తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 308 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | గురువారం | 21.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-




## ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న మోదీ
# ‘మెలోడీ’ గిఫ్ట్!

- ఇటలీ పర్యటనలో మోదీ
- ఆ దేశ ప్రధాని మెలోనికి ‘మెలోడీ’ చాక్లెట్ల గిఫ్ట్
- వీడియోను సోషల్ మీడియాలో పెట్టిన మెలోని
- చాలా మంచి టోఫీలంటూ వ్యాఖ్య
- ఇద్దరి పేర్లను కలిపి ‘మెలోడీ’ అంటున్న నెటిజన్లు



విజేత, న్యూ ఢిల్లీ, మే 20 : భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిల మధ్య ఉన్న ఫ్రెండ్‌షిప్‌ను నెటిజన్లు సరదాగా ‘మెలోడి’ అని పిలుస్తుంటారు. దీనిపై సోషల్ మీడియాలో ఎన్నో మీమ్స్ కూడా వచ్చాయి. అయితే ఈ క్రేజ్‌ను మోదీ భలే వాడుకున్నారు. తన ఇటలీ పర్యటనలో భాగంగా మెలోనికి సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చి అందరినీ నవ్వించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా రోమ్ చేరుకున్నారు మోదీ. ఈ సందర్భంగా మెలోనిని కలిసిన ఆయన.. భారత్‌లో ఎంతో పాప్యులర్ అయిన ‘పార్లే మెలోడీ’ చాక్లెట్ ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇద్దరు నేతల పేర్లను కలిపి ఇంటర్నెట్‌లో నడుస్తున్న ట్రెండ్‌ను దృష్టిలో పెట్టుకుని మోదీ ఈ సరదా గిఫ్ట్ ప్లాన్ చేశారు. ఈ చాక్లెట్ ప్యాకెట్‌ను అందుకున్న మెలోని.. ప్రధాని మోదీతో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను తన సోషల్ మీడియా ....

2



# జిల్లాలకు ఐటీ విస్తరణ

## - సరికొత్త ‘జీసీసీ పాలసీ’కి రేవంత్ రెడ్డి ఆదేశం

- జిల్లాల వైపు ఐటీ చూపు
- ఎండ్-టు-ఎండ్ సేవలు అందించేలా ప్రత్యేక సొసైటీ
- ఫ్యూచర్ సిటీకి సరికొత్త రూపు
- ప్రభుత్వ ఆఫీసుల్లో టి-ఫైబర్



విజేత, హైదరాబాద్, మే 20 : తెలంగాణలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (+జజ) ఏర్పాటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, ఐటీ రంగాన్ని కేవలం హైదరాబాద్ మహానగరానికే పరిమితం చేయకుండా జిల్లాలకు కూడా విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖల అంశాలపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**సరికొత్త జీసీసీ పాలసీ -- జిల్లాలకు ప్రోత్సాహకాలు**

హైదరాబాద్ అవతలి ప్రాంతాల్లో కూడా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఏర్పాటయ్యేలా ప్రత్యేకంగా జీసీసీ పాలసీ (GCC Policy) రూపొందించాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ హైవేల వెంట జీసీసీలు, డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. ఐటీ, ఇతర ఉద్యోగ అవకాశాలు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఇందుకోసం “బియాండ్ క్యూర్” (కోర్ అర్బన్ రీజియన్ అవతలి) ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.

**ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుల వేగవంతం**

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ (Bharat Future City)లో ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో పాటు పర్యావరణహిత నెట్-జీరో విధానాలను తప్పనిసరిగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**పెట్టుబడుల కోసం ‘ఇన్వెస్ట్ తెలంగాణ’**

రాష్ట్రంలో పెట్టుబడులను మరింతగా ప్రోత్సహించే డైనమిక్ ఏజెన్సీగా, ఇన్వెస్టర్లకు ఎండ్-టు-ఎండ్ సేవలు అందించేలా ‘ఇన్వెస్ట్ తెలంగాణ’ పేరుతో ప్రత్యేక సొసైటీని ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందులో ఐటీ, పరిశ్రమల శాఖలతో పాటు ఇంధన, ఆర్థిక శాఖల సీనియర్ అధికారులను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమిస్తారు. పారిశ్రామికవేత్తలు హైదరాబాద్ చేరుకున్నప్పటి నుంచి కార్యకలాపాలు ప్రారంభించే వరకు అన్ని అవసరాలను సమన్వయం చేసేందుకు ఒక ప్రత్యేక ఎస్కార్ట్ ఆఫీసర్‌ను కేటాయించనున్నారు...

2

## దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్..
# 24 గంటల పాటు సమ్మె

- ఆన్‌లైన్ ఫార్మసీలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్
- ఏఐఓసీడీ పిలుపుతో సమ్మెలో పాల్గొంటున్న 12.40 లక్షల మంది ఫార్మసిస్ట్‌లు
- ఆన్‌లైన్ మందుల అమ్మకాలు పూర్తిగా చట్టవిరుద్ధమని ఆరోపణ
- భారీ డిస్కౌంట్లను అరికట్టాలనేది ప్రభుత్వానికి ప్రధాన డిమాండ్
- సమ్మె సమయంలో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయని హామీ

విజేత, హైదరాబాద్, మే 20 : ఆన్‌లైన్‌లో నియంత్రణ లేకుండా జరుగుతున్న మందుల విక్రయాలు, భారీ డిస్కౌంట్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు, ఫార్మసీలు నేడు బంద్ పాటిస్తున్నాయి. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడీ) పిలుపు మేరకు ఈ 24 గంటల సమ్మెను చేపట్టారు. ఈ సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా ఉన్న 12.40 లక్షలకు పైగా ఫార్మసిస్ట్‌లు, మందుల పంపిణీదారులు తమ కార్యకలాపాలను నిలిపివేశారు.




**చట్టవిరుద్ధంగా ఆన్‌లైన్ అమ్మకాలు**

ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఆన్‌లైన్ మందుల విక్రయాలు పూర్తిగా చట్టవిరుద్ధమని, అక్రమమని ఏఐఓసీడీ జాతీయ అధ్యక్షుడు జేఎస్ షిండే ఆరోపించారు. ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీఎస్ఆర్ 817 నోటిఫికేషన్‌ను ఉటంకిస్తూ, ప్రస్తుత ఆన్‌లైన్ అమ్మకాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. “ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలపై ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో మేము మా వ్యతిరేకతను తెలిపాము. సరైన నియంత్రణ లేకపోతే ఈ వ్యవస్థ మాఫియా చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించాము. ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు ...

2

## కులగణనపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- జనగణనలో భాగంగా కులాల లెక్కింపు చేపట్టడానికి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్
- కులగణనకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను కొట్టేసిన ధర్మాసనం
- పథకాల అమలుకు కులగణన ఉపయోగపడుతుందని వ్యాఖ్య

2



## నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు
### - బండి సంజయ్

- కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించినట్లు వెల్లడి
- కన్న కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించిన సందర్భం ఉందా అని ప్రశ్న
- కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని కూల్చింది బీజేపీయే అన్న బండి సంజయ్



## బీరు బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్..

- సిద్దిపేట జిల్లాలో సంఘటన
- కింగ్‌ఫిషర్ బీరు బాటిల్‌లో కనిపించిన కండోమ్ ప్యాకెట్
- వైన్ షాపు ఎదుట బాధితుడి ఆందోళన.. సిబ్బందితో వాగ్వాదం
- రంగంలోకి దిగిన ఎక్సైజ్ శాఖ.. దర్యాప్తు ప్రారంభం



2

## హైదరాబాద్‌లో దారుణం..
### - పట్టపగలు నడి రోడ్డుపై మహిళ పట్ల యువకుడి అసభ్య ప్రవర్తన



2

## తెలంగాణలో 47 డిగ్రీలకు చేరనున్న ఎండలు
### - పలు జిల్లాలకు రెడ్ అలర్ట్



2

# సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు..
## - 66 మందిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు

- ఆపరేషన్ ఆక్టోబస్ 3.0లో భాగంగా వారిని అరెస్టు చేసిన పోలీసులు
- 13 రాష్ట్రాల్లో దాడుల నిర్వహించిన సైబర్ క్రైమ్ పోలీసులు
- 1,194 ఘోస్ట్ సిమ్ కార్డుల గుర్తింపు

విజేత, హైదరాబాద్, మే 20 : ఆపరేషన్ ఆక్టోబస్ 3.0లో భాగంగా సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు అందిస్తున్న 66 మందిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 13 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించారు. ఘోస్ట్ సిమ్ కార్డులతో దేశవ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరాలు చేసినట్లు గుర్తించారు. పద్దెనిమిది బృందాలతో ఏడురోజుల పాటు ఈ ఆపరేషన్‌ను కొనసాగించగా, 1,194 ఘోస్ట్ సిమ్ కార్డులను గుర్తించి, వాటిలో 544 కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

2

# దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్..
## - 24 గంటల పాటు సమ్మె

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటు చేయాలంటే ముందుగా పటిష్ఠమైన ఐటీ మౌలిక సదుపాయాలు అవసరమని ప్రభుత్వానికి సూచించాము" అని షిండే వివరించారు.

ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు

ఈ సమ్మె సందర్భంగా ఏఐఓసీడీ ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లను ఉంచింది. అవి: 1. ఆన్‌లైన్ ఫార్మసీలకు సంబంధించి జారీ చేసిన జీఎస్ఆర్ 817 నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేసి, మందుల విక్రయాలకు కొత్త మార్గదర్శకాలు రూపొందించాలి. 2. కరోనా మహమ్మారి సమయంలో తీసుకొచ్చిన జీఎస్ఆర్ 220 నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలి. 3. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ఇస్తున్న భారీ డిస్కౌంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ డిమాండ్లపై షిండే మరింత స్పష్టతనిచ్చారు. "ఒకవేళ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు భారీ డిస్కౌంట్లు ఇవ్వడం కొనసాగిస్తే, మాలాంటి ఆఫ్‌లైన్ కెమిస్ట్‌లకు కూడా పోటీపడే అవకాశం కల్పించాలి. ఇందుకోసం డ్రగ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ (డీపీసీఓ)ను సవరించి, మాకు అధిక మార్జిన్లు ఇవ్వాలి. అప్పుడే మేము కూడా వినియోగదారులకు ఎక్కువ డిస్కౌంట్లు ఇవ్వగలం" అని ఆయన అన్నారు.

అత్యవసర సేవలకు అంతరాయం లేదు :

దేశవ్యాప్త బంద్ జరుగుతున్నప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అత్యవసర మందుల సేవలను కొనసాగిస్తామని ఏఐఓసీడీ హామీ ఇచ్చింది. "ప్రజలకు అత్యవసర మందులు అవసరమైతే అందించడానికి మేము అన్ని ఏర్పాట్లు చేశాము. అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం ఉండదు" అని షిండే భరోసా ఇచ్చారు. ఈ నిరసనతో దేశంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఫార్మసీల మధ్య నియంత్రణ, వ్యాపార కార్యకలాపాలపై జరుగుతున్న చర్చ మరోసారి తీవ్రస్థాయికి చేరింది.

# కులగణనపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి..

విజేత, న్యూ ఢిల్లీ, మే 20 : దేశంలో కులగణన ప్రక్రియపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. జనగణనలో భాగంగా కులాల లెక్కింపును చేపట్టడానికి న్యాయస్థానం లైన్ క్లియర్ చేసింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం, వాటిని పూర్తిగా కొట్టివేస్తూ ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కులగణన అనేది పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, ఇటువం టి పరిపాలనాపరమైన వ్యవహారాలలో న్యాయస్థానాల జోక్యం ఎంతమాత్రం ఉండబోదని స్పష్టం చేసింది. సమాజంలో వెనుకబడిన జనాభా వివరాలు, వారి సామాజిక స్థితిగతులు కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా, వాటి సమర్థవంతమైన అమలుకైనా కులగణన అనేది ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇది నేటి పరిస్థితుల్లో తప్పనిసరి అని న్యాయమూర్తి పేర్కొన్నారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు ఎంతమంది వెనుకబడిన కులాల వారున్నారో తెలుసుకోవాలని వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ కీలక తీర్పుతో దేశవ్యాప్తంగా కులగణన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వాలకు ఉన్న చట్టపరమైన అడ్డంకులన్నీ తొలగిపోయినట్లయింది.

# నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు : బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, మే 20 : నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలే అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను 'మీ చివరి కోరిక ఏమిటి' అని అడిగితే చనిపోయిన తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటామని అన్నారు. తనను పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందిస్తూ, కేసీఆర్ పార్టీకి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరని అన్నారు. వారు ఫామ్ హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని అన్నారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని అన్నారు. అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

# తెలంగాణలో 47 డిగ్రీలకు చేరనున్న ఎండలు
## - పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

మొదటిపేజీ తరువాయి..

విజేత, హైదరాబాద్, మే 20 :
మంగళవారం రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 19 జిల్లాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఎండ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్‌లో అత్యధికంగా 45.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నల్గొండ, నిర్మల్, సిద్దిపేట, మంచిర్యాల, పెద్దపల్లి, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో అనేకచోట్ల 45 డిగ్రీల మార్కును దాటింది. హన్మకొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి వంటి జిల్లాల్లో 44-45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. హైదరాబాద్ నగరంలోనూ ఎండ తీవ్రత 43 డిగ్రీలకు చేరింది.


రెడ్ అలర్ట్, వడగాల్పుల హెచ్చరిక

రానున్న రెండు రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్, జనగామ, భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45-47 డిగ్రీల మధ్య నమోదవుతాయని, ప్రజలు మధ్యాహ్నం వేళ ఇళ్లకే పరిమితం కావాలని సూచించింది. మరోవైపు నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో మంగళవారం 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవడంతో అక్కడ కూడా రెడ్ అలర్ట్ జారీ చేశారు.

# బీరు బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్...

మొదటిపేజీ తరువాయి..

విజేత, సిద్ధిపేట, మే 20 :
బీర్ బాటిళ్లలో పురుగులు, బల్లులు రావడం గురించి విన్నాం. కానీ, ఏకంగా సీల్ చేసిన బీరు బాటిల్‌లోనే కండోమ్ ప్యాకెట్ రావడం సిద్దిపేట జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో బీరు ప్రియులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లిలోని లక్ష్మీ నరసింహ వైన్ షాపులో ఓ వ్యక్తి కింగ్‌ఫిషర్ లైట్ బీర్లు కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి కొన్ని బీర్లు తాగిన తర్వాత, సీల్ తీయని మరో బాటిల్‌ను చూడగా అందులో కండోమ్ ప్యాకెట్ కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఆ బాటిల్‌ను తీసుకుని వైన్ షాపు వద్దకు వెళ్లి సిబ్బందిని నిలదీశాడు. అయితే, అక్కడి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో అతడు మరింత ఆగ్రహానికి లోనయ్యాడు. ఈ వ్యవహారంపై బాధితుడు



వెంటనే స్థానిక ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న ఎక్సైజ్ అధికారులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. వైన్ షాపునకు చేరుకుని ఘటనపై ఆరా తీశారు. అసలు సీల్డ్ బాటిల్‌లోకి కండోమ్ ప్యాకెట్ ఎలా వచ్చిందని దర్యాప్తు చేస్తున్నారు. ఇది తయారీ సమయంలో జరిగిన లోపమా? లేక ఎవరైనా కావాలనే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారా? అనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలకు ఐటీ విస్తరణ..

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ కార్యాలయాల్లో 'టి-ఫైబర్' ఇంటర్నెట్...

వచ్చే మూడు నెలల వ్యవధిలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ ఆపరేటర్లకు బదులుగా ప్రభుత్వ పరిధిలోని టి-ఫైబర్ (T-Fiber) ఇంటర్నెట్ కనెక్షన్‌ను మాత్రమే వినియోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ఆరు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు టి-ఫైబర్‌కు మారడం ద్వారా ఇప్పటికే 54 కోట్ల రూపాయల విలువైన ఆర్డర్లు వచ్చినట్లు అధికారులు ఈ సమావేశంలో వెల్లడించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు..

ఈ ఉన్నత స్థాయి సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, టీజీఐఐసీ వీసీ & ఎండీ కె. శశాంక, ఐటీ&సీ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, పరిశ్రమల శాఖ కమిషనర్ & డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న మోదీ
# 'మెలోడీ' గిఫ్ట్!

మొదటిపేజీ తరువాయి..

ఖాతాలో పంచుకున్నారు. 'బహుమతికి చాలా థాంక్స్' అని ఆమె రాశారు. వీడియోలో మెలోని మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ నాకోసం చాలా మంచి టోఫీలు తెచ్చారు' అనగానే, పక్కనే ఉన్న మోదీ నవ్వుతూ 'మెలోడీ' అని అన్నారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. గంట వ్యవధిలో లక్షకు పైగా లైక్స్, దాదాపు 9,000 కామెంట్స్, 25 వేలకు పైగా షేర్స్ వచ్చాయి. రోమ్ చేరుకున్న మోదీకి మెలోనీ ఘన స్వాగతం పలికారు. ఇద్దరూ కలిసి కార్‌లో ప్రయాణిస్తూ నగర వీధుల్లో సందడి చేశారు. తర్వాత రాత్రి పూట రోమ్‌లోని ప్రసిద్ధ చరిత్రాత్మక కట్టడం కొలోసియంను సందర్శించారు. అక్కడ కాసేపు నడుస్తూ ఇరు దేశాల మధ్య మైత్రిని మరింత బలోపేతం చేయడంపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ పర్యటనలో మోదీని ఇటలీకి చెందిన ప్రముఖ చిత్రకారుడు జాంపాలో టొమాసెట్టి కలిశారు. ఆయన స్వయంగా గీసిన వారణాసి (కాశీ) పెయింటింగ్‌ను మోదీకి బహుమతిగా ఇచ్చారు. టొమాసెట్టికి భారతీయ సంస్కృతిపై ఉన్న ఇష్టాన్ని మోదీ 'ఎక్స్' వేదికగా అభినందించారు. రోమ్ నగరంలో కాశీ దృశ్యాలను చూడటం ఆనందంగా ఉందంటూ రాసుకొచ్చారు.

# సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు
## - 66 మందిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు

విజేత, హైదరాబాద్, మే 20 :
ఆపరేషన్ ఆక్టోబస్ 3.0లో భాగంగా సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు అందిస్తున్న 66 మందిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 13 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించారు. ఘోస్ట్ సిమ్ కార్డులతో దేశవ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరాలు చేసినట్లు గుర్తించారు. పద్దెనిమిది బృందాలతో ఏడురోజుల పాటు ఈ ఆపరేషన్‌ను కొనసాగించగా, 1,194 ఘోస్ట్ సిమ్ కార్డులను గుర్తించి, వాటిలో 544 కార్డులను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. సైబర్ నేరగాళ్ళకు 20 మంది పీవోఎస్ ఏజెంట్లు సహకారం అందించినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 10 మంది వోడాఫోన్ ఐడియా, ఏడుగురు ఎయిర్‌టెల్, ముగ్గురు జియో పీవోఎస్ ఏజెంట్లను అరెస్టు చేశారు. సిమ్ కోసం వచ్చిన వారికి తెలియకుండా మరో సిమ్ యాక్టివేట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# హైదరాబాద్‌లో దారుణం
## - పట్టపగలు నడి రోడ్డుపై మహిళ పట్ల యువకుడి అసభ్య ప్రవర్తన

విజేత, హైదరాబాద్, మే 20 :
హైదరాబాద్ నగరంలో పట్టపగలు, నడిరోడ్డుపై ఓ మహిళ పట్ల యువకుడు అసభ్యంగా ప్రవర్తించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. తన బిడ్డతో కలిసి ఇంటికి వెళ్తున్న మహిళను వెనుక నుంచి వచ్చి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డ్ కావడం, ఆపై సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నగరవాసుల్లో భయాందోళనలు, ఆగ్రహం వ్యక్తమవుతున్నాయి. నివాస ప్రాంతాల్లో మహిళల భద్రతపై ఈ ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 1:44 గంటల సమయంలో మణికొండ-నెక్నాంపూర్ పరిధిలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఈ ఘటన జరిగింది. ప్రాణతి ఈషా అపార్ట్‌మెంట్ సమీపంలో ఓ మహిళ తన బిడ్డను ఎడమ చేతితో ఎత్తుకుని, కుడి చేతిలో గొడుగు పట్టుకుని నడుచుకుంటూ వెళ్తోంది. ఎండ తీవ్రంగా ఉండటంతో ఇద్దరికీ గొడుగు అడ్డుపెట్టింది. ఆ సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ టీనేజ్ యువకుడు, ఆమె దుస్తులను పైకి లాగి అసభ్యంగా ప్రవర్తించాడు. ఆకస్మిక పరిణామంతో ఏం జరిగిందో అర్థం కాక ఆ మహిళ వెంటనే వెనక్కి తిరిగింది. అప్పటికే ఆ యువకుడు అక్కడి నుంచి పారిపోయాడు. కొద్ది క్షణాలు నిశ్చేష్టురాలైన ఆమె, ఆ తర్వాత ఆ యువకుడు పారిపోయిన వైపు నడిచివెళ్లడం సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా రికార్డ్ అయింది.


రంగంలోకి పోలీసులు..
ప్రత్యేక బృందాల ఏర్పాటు

ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ కావడంతో నార్సింగి పోలీసులు వెంటనే స్పందించారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి, కేసు నమోదు చేశారు. గుర్తు తెలియని నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద స్టాకింగ్, మహిళల గౌరవానికి భంగం కలిగించడం వంటి సెక్షన్ల కింద కేసు ఫైల్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ జి. హరికృష్ణ రెడ్డి తెలిపారు. నిందితుడిని గుర్తించి, అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. "సీసీటీవీ ఫుటేజీని ఫ్రేమ్ బై ఫ్రేమ్ విశ్లేషిస్తున్నాం. నిందితుడి కదలికలను గుర్తించేందుకు చుట్టుపక్కల ఉన్న మరిన్ని కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నాం" అని ఇన్‌స్పెక్టర్ వివరించారు.

# గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స

- ఫలించిన టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్. ఇ.టి.ఎల్.ఎ కృషి
- నగదు రహిత హెల్త్ కార్డులు ఇవ్వడానికి అంగీకరించిన ప్రభుత్వం





విజేత, మహేశ్వరం : ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత చికిత్స అందించటం కోసం హెల్త్ కార్డ్స ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఆవుల సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి వివిధ సందర్భాలలో ఉన్నతాధికారులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిలకు సమర్పించిన వినతి పత్రాలను పరిశీలించిన అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు జిల్లా పరిషత్ పాఠశాలలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల గురుకుల విద్యాలయాల సంస్థల పరిధిలో పనిచేస్తున్న గురుకుల ఉపాధ్యాయులకు కూడా హెల్త్ కార్డ్స సౌకర్యం కల్పిస్తూ మంగళవారం నాడు మెమో నెం.3739367 తో ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గురుకుల ఉపాధ్యాయులకు నగదు రహిత హెల్త్ కార్డ్స జారీ చేయుటకు కావలసిన వివరాలు ఉన్నతాధికారులు వెంటనే ఉపాధ్యాయుల నుండి సేకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి , రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, ఎస్సీ గురుకుల కార్యదర్శి ఇతర ఉ న ్నతాధికారుల కు టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఇ.టి.ఎల్.ఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఆవుల సైదులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇబ్రహీంపట్నం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- నియోజకవర్గ కన్వీనర్ గా బండి మహేష్ ఏకగ్రీవ ఎన్నిక**





విజేత, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ గా బండి మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ గౌరవ అధ్యక్షులుగా జమాల్పుర్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి ఉద్యమకారులను గౌరవించుటకు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో డి.జగన్ (అడ్వకేట్ జేఏసీ), వేణుగోపాల్ రావు ఉక్కుల అశోక్ (డాక్టర్స్ జేఏసీ, సురమోని సత్యనారాయణ, ఆర్.కృష్ణ యాదవ్ మీడియా జేఏసీ, మోహన్ రెడ్డి మంచాల (సీనియర్ ఉద్యమకారులు), అఛనా శంకర్ (సీనియర్ ఉద్యమాల నాయకులు), రవీంద్రనాథ్ గుప్తా (సీనియర్ పాత్రికేయుడు జేఏసీ నాయకులు), డి.సత్యనారాయణ (సీనియర్ ఉద్యమ నాయకులు), చిందం రఘుపతి (సీనియర్ ఉద్యమ నాయకుడు), నూతన గంటి శేఖర్ ( ప్రజాసంఘాల నాయకులు), శ్రీ పి జగదీష్ (సీనియర్ ఉద్యమ నేత), మాజీ జేఏసీ చైర్మన్ పసునూరి వినోద్ గుప్తా, (సీనియర్ ఉద్యమ నాయకులు) శెట్టి మల్ల వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ గా ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ... ప్రభుత్వము ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు నిచ్చి వారికి ఉద్యమ యోధులుగా గుర్తించి ఇంటి స్థలాలు అలాగే పింఛన్ విద్యా వైద్య రంగాలలో రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఇబ్రహీంపట్నంలో ఉద్యమకారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ఉద్యమకారునికి గుర్తింపు పత్రాన్ని అందచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంచాల మండల కోఆర్డినేషన్ కమిటీని నియమించారు. అందులో ఇటికల ప్రకాష్ రెడ్డి కన్వీనర్ గా, ఎండి జానీ పాషా, వీరమల్ల రంజన్ గౌడ్, కసరమోని శ్రీశైలం, మంత్రి నరసింహ, అలాగే ఇబ్రహీంపట్నం కమిటీ లో బి.సుధాకర్ గౌడ్, కట్ట గణేష్, మడుపు గోపాల్, డాక్టర్ లింగం, గుండ్ల మహేష్, గొరిగే కృష్ణ యాదవ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో గారిగె శేఖర్ గౌడ్, రాజన్నగారి శ్రీనివాస్, రామకృష్ణ, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ సాధన క్యాంపు - 2026






విజేత, ఇబ్రహీంపట్నం : రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ బడుల నుండి ఎంపిక చేసిన విద్యార్థులకు నిర్వహించే నిరంతర శిబిరాలలో భాగంగా ఈ వేసవిలో 25 రోజుల పాటు నిర్వహించారు.వివిధ పాఠశాల నుండి ఎంపికైన 85మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో క్రీడలలో సంవత్సరంలో 60 రోజుల పాటు శిక్షన అందిస్తారు. అలా మూడేళ్లలో 180 రోజుల పాటు పాటు శిక్షణ అందించేలా జి.ఎస్.ఎఫ్ ద్వారా శిక్షణ విధానం తయారు చేయబడింది. బుధవారం జరిగిన 25రోజుల సాధన శిబిరానికి విజయ భారతి మెంబెర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, సతీష్ గౌడ్, క్రీడా భారతి తెలంగాణ ప్రాంత అధ్యక్షులు, కోశాధికారి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్, రాజేందర్ రెడ్డి, గాంధీ గ్లోబల్ ఫామిలి పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమంలో అలరించాయి. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి విజయ భారతి, మెంబెర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వ క్రీడా వ్యవస్థకు జిఎస్ఎఫ్ సాధన శిబిరం ఒక నమూనా నిలుస్తుంది. ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వ బడుల్లో క్రీడా ప్రతిభకు కొదవ లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో సహజసిద్ధమైన శారీరక సామర్థ్యం, పట్టుదల, కష్టపడే తత్వం ఉన్న అనేక మంది విద్యార్థులు కనిపిస్తున్నారు. అయితే సరైన సమయంలో గుర్తింపు, శిక్షణ, పోషకాహారం, మార్గదర్శకత్వం లేక చాలామంది ప్రతిభ మధ్యలోనే కనుమరుగైపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రతిభను వెలికితీసే ప్రత్యామ్నాయ నమూనాల అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సాధన శిబిరాలు ఒక ప్రేరణాత్మక నమూనాగా నిలుస్తున్నాయి. అని అన్నారు. గౌరవ అతిథి సతీష్ తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాట్లాడుతూ...ఎంపికైన విద్యార్థులకు కేవలం ఆటలలోనే కాదు, క్రమశిక్షణ, సమయపాలన, వ్యక్తిత్వ వికాసం, జట్టు భావన వంటి జీవిత నైపుణ్యాలపై కూడా శిక్షణ అందించడం విశేషం. సదా వెంకట్, ఫౌండర్ జి.ఎస్.ఎఫ్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రతిభకు వేదికప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. విద్యార్థులలో దేశభక్తి, సేవాభావం, బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించే ప్రయత్నం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో సాధారణంగా కనిపించే ప్రధాన లోపం నిరంతర శిక్షణ లేకపోవడం. దీనికి ప్రత్యామ్నాయంగా రెసిడెన్షియల్ సాధన శిబిరాల ద్వారా క్రమబద్ధమైన సాధన వాతావరణం కల్పించడం మంచి ఫలితాలు ఇచ్చే విధంగా ఈ శిబిరాల ద్వారా జిఎస్ఎఫ్ సాధన కుటీర్ ద్వారా ప్రయత్నం జరుగుతుందన్నారు. శిబిరాల ద్వారా ఆహారం, డ్రెస్ కోడ్, ప్రోత్సాహక వాతావరణం కల్పించడం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సత్యం, ప్రమోద, జిఎస్ఎఫ్ సాద్రి ఇంచార్జ్, చంద్రా, స్పోర్ట్స్ వింగ్ ఇంచార్జి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విజేత రంగారెడ్డి

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

## బూడిద రామ్ రెడ్డి ఫౌండేషన్ సేవలు అద్వితీయం

**- ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్**




విజేత, ఇబ్రహీంపట్నం : మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మంచినీటి సరఫరా కేంద్రం (వాటర్ ఫిల్టర్) డ్రింకింగ్ మినరల్ వాటర్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ అన్నారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ వారు ఒక మంచినీటి సరఫరా కాకుండా పేద విద్యార్థుల చదువుల కొరకు, పేద ప్రజలకు వైద్య నిమిత్తం ఖర్చులకు ఆర్థిక సాయం అందించడం లాంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలను ముందుండడం చాలా గొప్ప విషయం అని ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభ కుమార్ బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ని అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం రాజు, ఆరుట్ల మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, వార్డు సభ్యులు పున్నం రాము, మణెమ్మ, బాలమని, లక్ష్మమ్మ, మమత శ్రవణ్, ఉప్పరిగూడ సర్పంచ్ నందకుమార్, జాపాల సర్పంచ్ రవి, ఆరుట్ల గ్రామ పెద్దలు చిందం రఘుపతి, మొర్రి ఐలయ్య, నూతనగంటి శేఖర్, అంజయ్య, గ్రామ యువకులు వినోద్, వెంకటేష్, ఎం.డి.సద్దాం, ఎం.డి.షాకేర్, కొత్తపల్లి సాయి గౌడ్, పొలమోని శ్రీకాంత్, లింగం, బాలు, శివ, కృష్ణ, మహిపాల్, రజినీ, తరుణ్, మనోహర్ బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు బూడిద చిన్న రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఐలేష్, నరసింహ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించి ఉపాధి హామీ పనులు చేసుకోవాలి

**- కోట్ పల్లి ఎంపీడీవో హేమంత్**





విజేత, వికారాబాద్ ప్రతినిధి : వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉపాధి హామీ పనులు సక్రమంగా చేసుకోవాలని కోటపల్లి ఎంపీడీవో హేమంత్ పేర్కొన్నారు, బుధవారం కోటపల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామ సర్పంచ్ షబానాభి సాదత్ పటేల్, ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ,కూల్ డ్రింక్, బాదం మిల్క్, తదితర చల్లని పానీయాలను కూలీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హేమంత్, మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్, గ్రామ ఉపసర్పంచ్ అబ్రహం, ఉపాధి హామీ సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఎంపీడీవో శారదమ్మను కలిసిన టీఎన్జీఓస్ ప్రతినిధులు



విజేత మహేశ్వరం : టీఎన్జీఓస్ మహేశ్వరం తాలూకా యూనియన్ ప్రతినిధులు బుధవారం మహేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీమతి ఎన్. శారదమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శారదమ్మకు యూనియన్ ప్రతినిధులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టీఎన్జీఓస్ మహేశ్వరం తాలూకా యూనియన్ అధ్యక్షులు టి. శ్రీధర్ రెడ్డి, కోశాధికారి జి. అమృత వర్షిణి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, కార్యాలయ పరిపాలనా సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ఎంపీడీవోతో చర్చించినట్లు తెలిపారు. మండల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సహకరిస్తామని శారదమ్మ హామీ ఇచ్చినట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, కార్యాలయాల్లో సౌకర్యాల మెరుగుదల, పరిపాలనా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

## మేడిపల్లిలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది - అధికారులు మౌనం ఎందుకు?




విజేత నల్లబెల్లి : మండలం మేడిపల్లి గ్రామ పరిసరాల్లో అక్రమ మట్టి దందా రోజురోజుకు పెరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.అనుమతులు లేకుండానే తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకూ ట్రాక్టర్లు, టిప్పర్లు అడ్డదిడ్డంగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకంగా ఎన్‌హెచ్–365 హైవేపై రోజూ మట్టి రేకులు నిర్భయంగా సంచరిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులకు మాత్రం కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహారంపై ఎమ్మార్వోను ప్రశ్నిస్తే "ఇది ఆర్డీవో పరిధిలోని విషయం" అంటూ బాధ్యతలను దాటవేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు పోలీసు శాఖ కూడా అక్రమ మట్టి రవాణాపై కఠినంగా వ్యవహరించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.ఇన్ని రోజులుగా బహిరంగంగానే మట్టి తరలింపు జరుగుతున్నా అధికారులు కేవలం వసూళ్లకే పరిమితమయ్యారా? అనే ప్రశ్నలు గ్రామాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగించే ఈ అక్రమ మట్టి దందాపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అక్రమ మట్టి తవ్వకాల వల్ల గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయని, దుమ్ము కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో కూడా మట్టి రవాణా కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు.తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని మేడిపల్లి పరిసరాల్లో జరుగుతున్న అక్రమ మట్టి దందాపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## చనిపోయిన కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం



విజేత, మొగుళ్ళపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి రవి వయసు,, (55) వడదెబ్బతో చనిపోవడం జరిగింది. గ్రామ ఉపసర్పంచ్ అల్ల ముత్యంరెడ్డి, మరియు వార్డు సభ్యులు డ్యాగ రమేష్, నాగపురి శ్రీనివాస్, గొర్ల భాగ్యలక్ష్మి సదానందం.. రవి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించారు. చనిపోయిన రవికి ఆత్మ శాంతి చేకూర్చకూరాలని వారు ఆ భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు.

## ఇంధన ధరల పెంపుతో పేదమధ్యతరగతి ప్రజలపై మరింత భారం పడుతోంది




విజేత బయ్యారం : పెట్రోల్,డీజిల్ ధరలను వరుసగా పెంచుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా ప్రజలు ఇంధన ధరల తగ్గింపు కోసం ఆందోళనలు నిర్వహిస్తున్న సమయంలోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మళ్లీ ధరలను పెంచడం దారుణమని విమర్శించారు.మూడు రోజుల క్రితమే పెట్రోల్,డీజిల్ ధరలను మూడు రూపాయలు పెంచిన కేంద్ర ప్రభుత్వం మంగళవారం మరోసారి లీటరుకు90పైసలు పెంచడం ప్రజలపై మరింత భారాన్ని మోపే చర్య అని అశోకన్నా పేర్కొన్నారు.ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు పెరిగి అన్ని రంగాలపై ప్రభావం పడుతుందని అన్నారు.పేద మధ్యతరగతి కుటుంబాలు జీవన వ్యయాల పెరుగుదలతో ఆర్థికంగా కుంగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు వాణిజ్య,గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరలను కూడా భారీగా పెంచి బీజేపీ ప్రభుత్వం ప్రజలపై కనికరం లేకుండా భారం మోపుతోందని విమర్శించారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తోందని అశోకన్నా ఆరోపించారు.ఆదానీ,అంబానీ వంటి కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం పాలకులు పని చేస్తున్నారని,గత12ఏళ్లుగా పేద ప్రజల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.ప్రజా వ్యతిరేక విధానాలను దేశ ప్రజలు ప్రతి ఒక్కరూ నిరసించాలని పిలుపునిచ్చిన ఆయన పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.లేకపోతే బీజేపీ ప్రభుత్వం ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

# పోలీస్ అధికారి అంటే ఈయనే..!

- వృత్తిలో సింహం.. సేవా గుణంలో స్నేహహస్తం..
- ప్రజల, రైతుల మన్ననలు పొందుతున్న కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి..
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'ఆదర్శ' పోలీసింగ్!



విజేత, వరంగల్ బ్యూరో : ఖాకీ చొక్కా వేసుకుంటే కరుకుదనం మాత్రమే కాదు, సమాజం పట్ల అంతులేని బాధ్యత, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే మానవత్వం కూడా ఉంటాయని నిరూపిస్తున్నారు కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి. శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేస్తూనే.. మరోవైపు రైతన్నలకు, సామాన్య ప్రజలకు సేవలు అందిస్తూ ఆయన చూపిస్తున్న చొరవ ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. "పోలీస్ అధికారి అంటే ఇలాగే ఉండాలి" అంటూ సామాజిక మాధ్యమాల్లో ఆయనపై వస్తున్న ప్రశంసల జల్లు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.



### రైతులతో మమేకం.. సమస్యల పరిష్కారమే లక్ష్యం



సాధారణంగా పోలీస్ అధికారులు అంటే స్టేషన్లు, కేసుల దర్యాప్తులతో తీరిక లేకుండా ఉంటారు. కానీ, ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాత్రం లభించిన ప్రతి ఖాళీ సమయాన్ని ప్రజోపయోగ కార్యక్రమాలకు కేటాయిస్తున్నారు. ముఖ్యంగా దేశానికి వెన్నెముక అయిన రైతన్నల కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ 'రైతు బాంధవుడు'గా నిలుస్తున్నారు. పొలాల గట్లపైకి వెళ్లి రైతులతో మాట్లాడటం, వారి సమస్యలను ఆలకించడం ఆయన నిత్యకృత్యంగా మార్చుకున్నారు.

### అవగాహనే ఆయుధంగా..

చైతన్యపథంలో యువత నేరాల నియంత్రణ కేవలం శిక్షల వల్లే సాధ్యం కాదని, ప్రజల్లో మార్పు రావడం ద్వారానే సమాజం బాగుపడుతుందని నమ్మే వ్యక్తి ప్రశాంత్ రెడ్డి.సైబర్ నేరాలు, మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన సదస్సులు నిర్వహించడం.యువత పెడదోవ పట్టకుండా, వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో దిశానిర్దేశం చేయడం.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను క్షేత్రస్థాయిలో అమలు చేయడం.

### సోషల్ మీడియాలో సెలబ్రిటీగా.. ఆదర్శంగా..

ఆయన చేస్తున్న సామాజిక సేవలు, ప్రజలతో మమేకమవుతున్న తీరుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు ఆయన సేవా నిరతిని కొనియాడుతూ రీట్వీట్లు, షేర్లతో హోరెత్తిస్తున్నారు. ఎంతో మంది యువ పోలీస్ అధికారులకు ఆయన ఒక రోల్ మోడల్‌గా (ఆదర్శంగా) నిలుస్తున్నారు.

> "ఖైదీలను మార్చడం కాదు, సమాజంలో నేరాలే జరగకుండా చూడటమే అసలైన పోలీసింగ్. ప్రజలకు సేవ చేయడంలో దొరికే తృప్తి మరెక్కడా దొరకదు."
> - ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి శైలి



పదవి అనేది అధికారం చలాయించడానికి కాదు, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవడానికి అని నిరూపిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్టను హిమాలయాలంత ఎత్తుకు తీసుకెళ్తున్న కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డికి 'విజేత తెలుగు జాతీయ దిన పత్రిక' తరఫున అభినందనలు.

## ప్రభుత్వ బడి ముద్దు.... ప్రైవేటు బడి వద్దు...

- బడిబాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిన్న సరిత

విజేత, మొగుళ్ళపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే మొట్లపల్లి గ్రామంలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి బడిబాట కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిన్న సరిత ప్రారంభించి.. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు ప్లకార్డ్స్ చేత పట్టుకుని మైక్ సెట్ ద్వారా బడిబాట పాటలను. మారుమ్రోగిస్తూ బడిబాట కరపత్రాలను పంచుతూ గ్రామంలోని ప్రతి వీధి గుండా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉండే అన్ని రకాల వసతులను క్లుప్తంగా గ్రామ ప్రజలకు వివరించారు..



బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్న సరిత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాల అమ్మ ఒడి లాంటిదని, విశాలమైన ఆటస్థలం, విశాలమైన తరగతి గదులు, డిజిటల్ క్లాసులు 3 జతల ఉచిత యూనిఫార్మ్స్, 12 రకాల వస్తువులతో వెల్కమ్ కిట్టును ప్రభుత్వం అందిస్తున్నదని, మా పాఠశాలలో ప్రత్యేకంగా గురుకుల సెట్ కోచింగ్ ఇస్తూ ప్రతి సంవత్సరం అత్యధిక మంది విద్యార్థులు గురుకుల పరీక్షలో సీటు సాధిస్తున్నారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. కావున ఆలోచించి ప్రభుత్వం బడిలోనే విద్యార్థులను చేర్పించి మనబడి ని కాపాడుకుందాం.. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు తోటపల్లి మహేష్, ఉయ్యాల సురేందర్, శ్రీధర్ రాయబారపు సునితాదేవి, మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ లోని జ్యువెలరీ షోరూంలు, హోటళ్లలో సిపి గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీలు

- భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాల పనితీరుపై ముమ్మర తనిఖీలు
- షోరూంలలో మెటల్ డిటెక్టర్లు, ఎమర్జెన్సీ అలారాలు తప్పనిసరి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు నగర పోలీస్ కమిషనర్ హెచ్చరిక

విజేత, కరీంనగర్ : నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో భాగంగా బుధవారం కరీంనగర్ నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు పలు బంగారు ఆభరణాల షోరూంలు లాడ్జీలు బస చేసే హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఏసీపీలు వెంకటస్వామి వేణుగోపాల్ వాసాల సతీష్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావుతో పాటు స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారుఈ సందర్భంగా కమీషనర్ గౌష్ ఆలం హోటళ్లు జ్యువెలరీ షోరూంల నిర్వాహకులకు పలు కీలక సూచనలు ఆదేశాలు జారీ చేశారుబంగారు ఆభరణాల షోరూంలలో కట్టుదిట్టమైన భద్రత జ్యువెలరీ దుకాణాల్లో ఖచ్చితంగా అర్హత గల భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు షోరూంల ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లోపలికి వచ్చే వారిని తనిఖీ చేయడానికి హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్లను ఖచ్చితంగా ఉపయోగించాలని ఆదేశించారుఎమర్జెన్సీ అలారమ్స్ ఏర్పాటు అత్యవసర సమయాల్లో అప్రమత్తం చేయడానికి దుకాణాల్లో పలు చోట్ల ఎమర్జెన్సీ అలారమ్స్ అమర్చాలని వాటిని నొక్కిన వెంటనే పోలీసులకు సమాచారం అందేలా అధునాతన సాంకేతికతను అనుసంధానం చేసుకోవాలన్నారు హోటళ్లు లాడ్జీల నిర్వాహకులకు ఆదేశాలు హోటళ్లలో రూమ్ లు అద్దెకు ఇచ్చే సమయంలో కస్టమర్ల నుంచి ఖచ్చితంగా ఆధార్ కార్డ్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులను సేకరించాలి వారు ఇచ్చే ఫోన్ నంబర్లను క్రాస్ చెక్ నిజమా కాదా అని సరి చూసుకోవడం చేసుకోవాలి ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలిసీసీ కెమెరాల పర్యవేక్షణ అన్ని వ్యాపార సముదాయాలు హోటళ్లలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని వాటి విజువల్స్ స్పష్టంగా ఉండేలా బ్యాకప్ సామర్థ్యం సరిగ్గా ఉండాలని స్పష్టం చేశారునగరంలో ప్రజల ఆస్తి ప్రాణ రక్షణకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని వ్యాపార సంస్థల నిర్వాహకులు పోలీసుల నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహించి నగర భద్రతలో భాగస్వాములు కావాలని సిపి గౌష్ ఆలం పిలుపునిచ్చారు భద్రతా ప్రమాణాల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు






# చొప్పదండి మండలంలో పేరుకుపోయిన లక్షన్నర ధాన్యం బస్తాలను తక్షణం తరలించాలి

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

విజేత, చొప్పదండి : చొప్పదండి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లక్షకు పైగా నింపిన బస్తాలు,ధాన్యం పేరుకుపోయి, దాదాపు 50 శాతం ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోయిందని, ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ చొప్పదండి,రూరల్,పట్టణ బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి స్థానిక తహశీల్దార్ నవీన్ కుమార్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇస్తున్న హామీలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమవుతున్నాయని క్షేత్రస్థాయిలో ధాన్యం తరలింపునకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంలో రోజుకు కనీసం 3 శాతం కూడా తరలించడం లేదు. ఇదే పరిస్థితి ఉంటే మరో నెల రోజులైనా ధాన్యం తరలింపు పూర్తి కాదు అని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ నెల 25వ తేదీన నూతన వ్యవసాయ కార్తె (రోహిణి) వస్తున్నందున, ఆలోపే ధాన్యం పూర్తిగా తరలించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించినా, క్షేత్రస్థాయిలో అది ఎక్కడా అమలు కావడం లేదన్నారు.జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ధాన్యందిగుమతిచేసుకోకపోవడంతో లారీ యజమానులు లారీలు పెట్టడానికి వెనకడుగు వేస్తున్నారు.ప్రభుత్వ సూచనలను మిల్లర్లు పాటించడం లేదు, సరికదా మిల్లర్ల సూచనలనే ప్రభుత్వమే పాటిస్తున్నట్టు కనిపిస్తోందని ఆరోపించారు.ప్రభుత్వం సకాలంలో గోనె సంచులు ఇవ్వకపోవడంతో,దేశాయిపేటలో రైతులే సొంతంగా సంచులు కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని"అకాల వర్షాలు పడితే ధాన్యం రంగు మారి అటు రైతులు, ఇటు ప్రభుత్వం ఇద్దరూ నష్టపోయే ప్రమాదం ఉందనీ అయినా సరే అధికారుల్లో చలనం లేకపోవడం దారుణమని వాపోయారు.నాణ్యమైన ధాన్యాన్ని బి గ్రేడ్ లో కొంటుంటే జిల్లా కలెక్టర్ఎందుకు ప్రశ్నించడం లేదన్నారుకరీంనగర్ జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన మిల్లర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి,కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోబీజేపీ చొప్పదండి రూరల్ అధ్యక్షులు మొగిలి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శిచేపూరిసత్యనారాయణ,కౌన్సిలర్ కుమార్, గొల్ల గట్టయ్యసింగిరెడ్డి భూమిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్ ఎడ్ల



సురేష్, చల్ల అనుష్, మాజీ ఉపసర్పంచ్లు విలసాగరం అంజయ్య, బైరగొని కిట్టు గౌడ్,సంఘ నరేష్ , కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు కళ్లెం మనిష్ రెడ్డి, పెంచికల రమాదేవి, జొంగోని తిరుపతి గౌడ్, దొంతి సారపు సంపత్, తాటికొండ కుమార్, మంచి కట్ల మల్లేష్,తాడూరి శివకృష్ణ, రాపల్లి శ్రీనివాస్, గుర్రం సమర సింహారెడ్డి, ఒడ్నాల శశిధర్, అమరగుండ తిరుపతి, నెల్లి అనిల్ ,ఊరెళ్ల తిరుపతి, ఒరుగుల తిరుపతి, బైకన్ రాజు బైర మల్లేష్,,కాలోజీ వెంకటరమణ,చుక్క శ్రీకాంత్ , కొత్తూరి అశోక్ అర్ధవెల్లి శ్రీనివాస్,స్వర్గం కళ్యాణ్, భక్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ విజ్ఞప్తి - పంట వ్యర్థాలను కాల్చకండి

- పర్యావరణ, ఆరోగ్య, భూసార పరిరక్షణకు సహకరించండి
- మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

విజేత, చొప్పదండి : చొప్పదండి మండల వ్యవసాయదారులందరికి పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిపోయే వ్యర్థాలను నిప్పంటించడం వల్ల కలిగే నష్టాలను మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ పలు సూచనలను సలహాలను అందించారు. ముఖ్యంగా పంట వ్యర్థాలు కాల్చడం వల్ల వెలువడే దట్టమైన పొగ, విష వాయువులు గాలిలో కలిసి రోడ్లపై ప్రయాణించే వాహనదారులకు దృశ్యమానత తగ్గి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, పర్యావరణ, ఆరోగ్య హాని విషపూరిత వాయువులు వాతావరణాన్ని కలుషితం చేసి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది అని పంటలకు నిప్పు వల్ల నేలలోని ముఖ్యమైన సూక్ష్మ జీవులు,పోషకాలు కాలిపోయి భూసారం తీవ్రంగా తగ్గిపోతుంది. దీని వల్ల దిగుబడులు పడిపోతాయి. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా,రోటవేటర్‌తో కలియదున్ని, డీకంపోజర్లు చల్లడం ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చు. దీనికి ఒక ఎకరాకు కేవలం 300 రూపాయల ఖర్చు మాత్రమే అవుతుంది అని ఇది భూసారాన్ని పెంచి, దిగుబడిని వృద్ధి చేస్తుంది అని కావున మండల రైతులందరూ పంట వ్యర్థాలను కాల్చకుండా, ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించి పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని, భూసారాన్ని కాపాడాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ




మహేష్ రైతాంగాన్ని కోరారు.

# విజేత కరీంనగర్

కరీంనగర్ , పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

## నకిలీ మందుల ఆన్లైన్ అమ్మకాలపై నిరసన మెడికల్ దుకాణాలు స్వచ్ఛంద బంద్



విజేత, కరీంనగర్ : ఇల్లంతకుంట మండలంలో బుధవారం అఖిల భారత కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు అన్ని మెడికల్ దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు ఆన్లైన్ అమ్మకాలను నకిలీ మందులను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్ నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు సామజలపతి రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

## మంగపేట చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ గౌస్ ఆలం



విజేత, కరీంనగర్ : బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు గంగాధర మండలం మంగపేట చెక్ పోస్ట్ ను సి పి గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాలని ఆయన ఆదేశించారు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని సిసి కెమెరాలు లైటింగ్ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు అనుమానిత వాహనాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు ఈ తనిఖీల్లో ఏసీపీ విజయ్ కుమార్ సిఐ ప్రదీప్ కుమార్ ఎస్ఐ వంశీకృష్ణ పాల్గొన్నారు

## మహిళా సాధికారతకు అడుగులు

**- ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**



విజేత,చొప్పదండి: మహిళా సాధికారత, స్వయం ఉపాధి లక్ష్యంగా ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ చొప్పదండి మండలంలో అందిస్తున్న సేవలు అభినందనీయంగా నిలుస్తున్నాయి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాగంపేట, గ్రామం లో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం విజయవంతంగాకొనసాగుతుంది ఈ కేంద్రాల ద్వారా మహిళలకు కుట్టు రంగంలో నైపుణ్యాలు పెంపొందించే విధంగా ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ముఖ్యంగా కుట్టు మిషన్లు తీసుకున్న మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తూ స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తున్నారు.బుధవారం రాగంపేట కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న మహిళలకు స్వయం ఉపాధి కోసం డిస్కౌంట్ ధరలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ మిషన్లు మహిళలు ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందేందుకు దోహదపడనున్నాయి. ఈ కార్యక్రమం ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగగా, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జ్ చిలుముల స్వప్న సమన్వయంతో విజయవంతంగా సాగింది. రాగంపేట ట్రైనింగ్ టీచర్ తమ్మనవేణి కవితగ్రామ సర్పంచ్ మామిడి రాజేశం, ఉప సర్పంచ్ కళ్లెం రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ఫౌండేషన్ చేస్తున్న సేవలను స్థానిక ప్రజలు అభినందించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



విజేత, ఇల్లంతకుంట : మండలం లోని వెల్జిపురం గ్రామంలో కాత్యాయని హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భం గా సర్పంచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మన ప్రధాన లక్ష్యం, కంటి చూపు సమస్యతో బాధపడుతున్న పేద ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామంలో మరిన్ని నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి ఉన్నత వైద్యానికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి,నరేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం, వార్డు సభ్యులు, బొజ్జ శ్రీనివాస్, సంగేపు వేణు, ముత్తవ్వ, దేశెట్టి కవిత, బాబు చందర్, బొల్లారం ప్రసన్న కుమార్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# రేగులకుంటలో ఆధార్ ఫేస్ అథెంటికేషన్ ప్రారంభించిన సర్పంచ్ కుంజా వినోద్



విజేత, ములకలపల్లి : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ములకలపల్లి మండలం, జగన్నాధపురం గ్రామ పంచాయతీ పరిధి లోని రేగులకుంట గ్రామంలో పింఛను లబ్ధిదారుల కోసం ఆధార్ ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పింఛను లబ్ధిదారులందరూ తప్పనిసరిగా స్థానిక పంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ ఆధార్ ఫేస్ నిర్ధారణను చేయించుకోవాలని కోరారు. బయోమెట్రిక్ లేదా ముఖ గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసుకోని పక్షంలో భవిష్యత్తులో పింఛను రద్దయ్యే అవకాశం ఉందనే విషయాన్ని లబ్ధిదారులు గమనించాలని ఆయన హెచ్చరించారు.పింఛన్ దారులకు ఈ ప్రక్రియపై ఎలాంటి సందేహాలు ఉన్నా, వెంటనే పంచాయతీ సెక్రటరీ గారిని కలిసి వివరాలు తెలుసుకోవచ్చని సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం సూపర్ వైజర్ సురేష్మరియు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# సత్తుపల్లి మున్సిపాలిటీ నిర్లక్ష్యం.. తప్పిన పెను ప్రమాదం

- రోడ్డుపై గొయ్యితవ్వి వదిలేయడంతో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న థార్ వాహనం
- ఘటనపై స్పందించిన సత్తుపల్లి పట్టణ బీజేపీ
- సంబంధిత మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





విజేత, సత్తుపల : సత్తుపల్లి పట్టణంలోని కృషి బైపాస్ రోడ్డులో మున్సిపాలిటీ సిబ్బంది చేపట్టిన పనుల్లో నిర్లక్ష్యం కారణంగా పెను ప్రమాదం తృటిలో తప్పింది. రోడ్డుపై భారీగా గొయ్యి తవ్విన అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు లేదా భద్రతా చర్యలు ఏర్పాటు చేయకుండా వదిలేయడంతో బుధవారం అర్ధరాత్రి ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం, రాత్రి సమయంలో ప్రయాణిస్తున్న ఓ మహీంద్రా థార్ వాహనం రోడ్డుపై ఉన్న మట్టి దిబ్బపైకి ఎక్కి అదుపుతప్పి సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగిపోవడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విద్యుత్ అంతరాయంతో ప్రజలు రాత్రంతా ఉక్కపోతలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోయినా, మరింత పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పనులు నిర్వహించే సమయంలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడ్డారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, రోడ్డు పనుల ప్రాంతాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ ఘటనపై స్పందించిన భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు బానోత్ విజయ్, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# తరాలు మారినా.. తలరాత మారని తల్లాడ..

- మేజర్ పంచాయతీ.. అభివృద్ధిలో మైనర్ ..
- పక్క మండలలతో పోలిస్తే అభివృద్ధి శూన్యం
- కనీసం జూనియర్ కాలేజీకి నోచుకోని వైనం
- పేరుకు ప్రధాన పెద్ద కూడలి.. వసతులు సున్న..



విజేత, తల్లాడ :
దశాబ్దాల కాలంలో పేరుకు మాత్రమే పరిమితమై అభివృద్ధిలో నామమాత్రంగా కనిపిస్తున్న మేజర్ పంచాయతీ,మండల పరిస్థితి. ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన అభివృద్ధి పేరుకు మాత్రమే మిగిలిపోయింది. తల్లాడ అంటే జిల్లాలోనూ రాష్ట్రంలోనూ తెలియని వాళ్ళు ఉండరు, ప్రధాన నగరాలకు వెళ్లాలంటే తల్లాడ మీదుగా వెళ్లాల్సిందే అప్పటిలోనే తల్లాడ ప్రధాన కూడా భారీగా నిర్మించి ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. దశాబ్దాల క్రితం తల్లాడ మీదుగా ప్రయాణించిన వారు సహితం తల్లాడను చూసి అప్పుడు ఎలా ఉందో ఇప్పుడు పరిస్థితి అలాగే ఉందని పలువురు మాట్లాడుతూ చర్చించుకోవడం చూస్తుంటే ఇప్పటి తరానికి కూడా పరిసితి అర్థం అవుతుంది. మండలంలో అనేక సమస్యలు పాతుకుపోయి కూర్చున్న తల్లాడ అభివృద్ధిని ఈ తరం వల్ల అయినా చూసే అవకాశం దక్కుతుందా. పక్క మండలాల్లో అయినా వైరా కల్లూరు మున్సిపాలిటీగా అభివృద్ధి చెంది ఇండోర్, అనేక క్రీడా ప్రాంగణాలతో క్రీడాకారులకు ఆతిథ్యమిస్తున్నాయి.

★ నిర్మాణం లేని ప్రభుత్వ కళాశాల..
పక్క మండలాలతో పోలిస్తే ప్రభుత్వ కళాశాల లేని మండలం గా తల్లాడ నిలిచిపోయింది. దశాబ్దాల కాలంగా ప్రభుత్వ కళాశాల ఏర్పాటు వాళ్ళ అధికారులు నాయకులు అవలంభించిన తీరు విద్యార్థుల పట్ల అశ్రద్ధ కనిపిస్తుంది. కళాశాల చదువుల కోసం విద్యార్థులు పక్క మండలాలకు వెళుతూ రవాణా ఖర్చులు భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

★ డ్రైనేజీ వ్యవస్థ...
ప్రధాన సమస్యలలో డ్రైనేజీ వ్యవస్థ ఒకటి. చిన్న వర్షం వస్తే పలు కాలనీలు చెరువులు తలపించేలా కనిపిస్తాయి. వర్షాకాలం వస్తే లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటు జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, అనేక సంవత్సరాలగా వర్షపు నీరు ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లోనే వస్తువులు నిత్యవసర సరుకులు తడిసిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. వర్షాకాలం వస్తే రైతు కళ్ళల్లో ఆనందం పలు కాలనీలకు దుఃఖం మాత్రమే మిగులుస్తున్నాయి.

★ భారీ ప్రధాన కూడలి...
దశాబ్దాల క్రితం నిర్మించిన భారీ ప్రధాన కూడలి నేటికీ అలానే మిగిలిపోయింది. అనేక సందర్భాలలో ప్రమాదాలు సంభవించి మరమతులతో సరిపెట్టారు. నేడు పెరిగిన ట్రాఫిక్ సమస్యతో ప్రధాన కూడలితో అనేక సమస్యలతో దర్శనమిస్తున్నాయి. ఈ మధ్యకాలంలోనే ప్రధాన కూడలిలో అలంకరణ పనులు జరిపించిన మూడు నాలుగు ముచ్చటగానే మిగిలిపోయాయి. కనీసం నగరాలకు వెళ్లే సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరం.

★ తాగునీటి సమస్య.....
తల్లాడ ఎదుర్కొంటున్న సమస్యలను అతిపెద్ద సమస్య త్రాగునీరు. దేశం పరంగా రాష్ట్రపరంగా అభివృద్ధి చెందుతున్న అభివృద్ధి పథంగా దూసుకెళ్తామనీ చెప్పే నాయకులు ఇప్పటికి త్రాగే నీటిని డబ్బులు వెచ్చించి కొనుక్కోవాల్సిన పరిస్థితి తల్లాడ ప్రజలకు ఏర్పడింది. ఏదో నామమాత్రపు పనులతో నెట్టుకోస్తున్న ఇంతవరకు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించలేకపోయారు. మిషన్ భగీరథ పప్పు కలెక్షన్లు ఏర్పాటు చేసిన అవి పేరుకు మాత్రమే మిగిలిపోయాయి. ప్రజలకు నిత్యవసర వస్తువులలో ఒకటైన త్రాగునీరును అందించలేకపోవడం ప్రభుత్వాలు, అధికారుల నాయకుల యొక్క నిర్లక్ష్యమే

★ ట్రాఫిక్ సమస్య....
తల్లాడ మీదుగా వందలాది వాహనాలు రాజమండ్రి భద్రాచలం ప్రయాణిస్తుంటాయి. తల్లాడలో రోడ్డుకిరువైపులా ఏర్పాటుచేసిన పలు షాపుల వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. బస్టాండ్ కాంప్లెక్స్ కు సంబంధించిన షాపుల నిర్వాహకులు వ్యాపారం నిమిత్తం రూముకు ముందు షెడ్లు ఏర్పాటు చేసి రోడ్డు వరకు వ్యాపారాలు నిర్వహించడంతో కొనుగోలు వచ్చిన కొనుగోలుదారులు రోడ్లమీద వాహనాలు నిలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పలు అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించిన ఫలితం లేకుండా పోయింది. పలువురు రహదారుల ఆక్రమణాలతో వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది.

★ డివైడర్, సెంట్రల్ లైటింగ్ సిస్టం...
ప్రమాదాలకు ముఖ్య కారణంగా డివైడర్ దర్శమిస్తున్నాయి. రోడ్డుకి సమాంతరంగా ఉన్న డివైడర్లు వాహనదారులకు కనిపించక వాహనాలు డివైడర్లు మీదుగా వెళ్లి అనేక ప్రమాదాలు సంభవించాయి. పలుమార్లు




పత్రికలో ప్రచురించిన ఎటువంటి ఫలితం కనిపించలేదు... డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడంలో కూడా అధికారులు విఫలమయ్యారు.

★ బస్టాండ్ ప్రాంగణం...
ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన బస్టాండ్ ప్రాంగణం ఎటువంటి అభివృద్ధి లేకుండా అలాగే మిగిలిపోయింది. వర్షాకాలం వర్షపు నీటితో చెరువుల దర్శనమిస్తాయి. బస్టాండ్ వర్షాకాలం కురుస్తున్న చిన్న చిన్న మరమతులతోనే సరిపెడుతున్నారు.

★ తీవ్రమైన కోతుల బెడద...
తల్లాడ పంచాయతీ పరిధిలో మనుషుల సంఖ్య కంటే కోతుల సంఖ్య అధికంగా కనిపిస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలలో కోతుల బెడద ప్రధానంగా కనిపిస్తుంది, బస్టాండ్ ప్రాంగణంలో ప్రధాన సెంటర్లలో నడుచుకుంటూ వెళ్లే వారి మీరు దాడి చేస్తూ చేతిలో ఉన్న వాటిని లాక్కొని వెళ్తున్నాయి. కోతులకు భయపడి ఇంటికి నెపకం చేయ ఏర్పాటు చేసుకుంటున్నారు అంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం అవుతుంది.. కోతులు దాడిలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. తల్లిదండ్రులు పని నిమిత్తం వెళ్తూ ఇంటి దగ్గర పిల్లల కోసం మనుషులను కాపలా పెట్టి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అనేక విలువైన వస్తువులను ధ్వంసం చేస్తూ ప్రజల యొక్క ఆస్తికి నష్టం కలిగిస్తున్నాయి.

అనేక సమస్యలు ఎదుర్కొంటున్న తల్లాడకు సమస్యల పరిష్కారం జరుగుతుందా.. ఎలక్షన్ సమయంలో నాయకులు ఇచ్చే హామీలను నెరవేరుస్తారా.. ఇప్పుడు ఉన్న రాబోయే తరం అభివృద్ధి చెందిన తల్లాడను చూస్తారా.. లేక తరాలు మారిన అదే తల్లాడను చూడాల్సిన పరిస్థితి వస్తుందా వేచి చూడాల్సిందే..

**వేము విజయ్**
**తల్లాడ మండల రిపోర్టర్..**

# ములకలపల్లిలో సంపూర్ణంగా మందుల షాపుల బంద్

**- కేంద్ర పాలసీలకు వ్యతిరేకంగా కెమిస్ట్స్ అసోసియేషన్ నిరసన**

విజేత, ములకలపల్లి : ములకలపల్లి మండలంలో మందుల దుకాణాల బంద్ సంపూర్ణంగా, విజయవంతంగా ముగిసింది. పాల్వంచ యూనిట్ పరిధిలోని ములకలపల్లి మండల కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ సోదరులందరూ ఈ బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. బంద్ సందర్భంగా మండల కేంద్రంలో కెమిస్ట్‌లు శాంతియుతంగా భారీ ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ మెడిసిన్ (ఈ-ఫార్మసీ) అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ అమ్మకాల వల్ల స్థానిక ఫార్మసీలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీల అధిక ధరల దోపిడీని, వారి మోనోపలీని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆన్‌లైన్ ఫార్మసీల రద్దు: ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఔషధాలను ఆన్‌లైన్‌లో విక్రయించడాన్ని వెంటనే నిలిపివేయాలి.నకిలీ మందుల నివారణ: మార్కెట్లోకి వస్తున్న నకిలీ మందుల చలామణీని కఠినంగా నిలువరించాలి.కోవిడ్ జీవోల రద్దు: గతంలో కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో తెచ్చిన తాత్కాలిక జీవో లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి.అన్నారు ఈ కార్యక్రమంలో బుజ్జి,



వేణు, విశ్వాస్, నాగరాజు, రఫీ, మహేష్, సుబ్రహ్మణ్యం, చిన్నారావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం.. అభివృద్ధిలో ప్రతీకగా తీర్చిదిద్దుతాం..

- బీరంగూడ, అమీన్పూర్ డివిజన్ల లో సుడిగాలి పర్యటన..
- త్వరలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





అమీన్పూర్ విజేత : అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని తులసివనం కాలనీ, భ్రమరాంబిక నగర్ కాలనీ, ఏ ఆర్ బృందావన్ కాలనీ, కె ఎస్ ఆర్ కాలనీ, అంజనాద్రి కాలనీ, టైలర్ కాలనీ, ఎన్ ఎస్ ఎల్ కాలనీ, ఎన్ బి ఆర్ కాలనీ, ఇక్రిశాట్ కాలనీలలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. నేరుగా ప్రజలు, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సీసీ రోడ్లు, యూజిడీలు, విద్యుత్, తాగు నీరు తదితర అంశాలపై చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను నివేదిక రూపంలో తనకు అందించాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించి నిర్దేశించిన గడువుగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అమీన్పూర్ పరిధిలో దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టడంతో పాటు.. ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలకు సైతం అందించేందుకు ఇప్పటికే ప్రణాళికలు పూర్తయ్యాయని తెలిపారు. కాలనీలలో ప్రభుత్వ స్థలాలు పార్కులు కబ్జాలు గురికాకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య విషయంలో ప్రజలకు ఇబ్బందులకు తలెత్తకుండా నూతన సిబ్బందిని సైతం నియమిస్తున్నట్లు తెలిపారు. నూతన కాలనీలు ఏర్పడడంతో విద్యుత్ డిమాండ్ పెరిగిందని.. ఇందుకు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్లతోపాటు పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు మాట్లాడటం తన నైజం అని.. మిగతా సమయం ప్రజల అభివృద్ధి సంక్షేమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు సైతం భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని.. అవసరమైన నిధులు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అతి త్వరలో బీరంగూడలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనన్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి నేరుగా ఎమ్మెల్యేనే స్వయంగాతమ కాలనీలకు రావడం పట్ల ఆయా కాలనీల ప్రతినిధులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బాలరాజు, కృష్ణ, యూనుస్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్ డిఈ వెంకటరమణ, జలమండలి డిజిఎం శివకుమార్, విద్యుత్ శాఖ ఏడి సంజీవ్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

## నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం

**- సర్పంచ్ భవాని బాలకిషన్, ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్**



విజేత గజ్వేల్ : నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని సర్పంచ్ భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ అన్నారు. మర్కూక్ t మండలం పాములపర్తి గ్రామంలో ఒక్కటవ వార్డులో కొన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ త్రాగునీరు సరిగా రాకపోవడంతో నీటి సమస్య ఉందని వార్డు ప్రజలు సర్పంచ్ కి చెప్పడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ ఒకటవ వార్డులో పర్యటించి నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటవ వార్డలో వేసవికాలం దృష్ట్యా కొన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ త్రాగునీరు సరిగా రాకపోవడంతో అది గ్రహించిన సర్పంచ్ మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.వారితోపాటు వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్,నిరుడీ రాజు, వాటర్ మెన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో హెరిటేజ్ వాక్ నిర్వహణ

**- మండల పంచాయతీరాజ్ అధికారి రవీందర్ రెడ్డి**







విజేత, మహేశ్వరం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కొనేరి మెట్ల బావి వరకు పర్యటన చేపట్టి, అనంతరం శివగంగా ఆలయం నుంచి గడికోట ప్రాంగణంలోని శిథిలావస్థకు చేరుతున్న బావి పరిశుభ్రత, పరిరక్షణపై చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, జిల్లా పర్యాటక అధికారి ఎస్. ప్రభాకర్, ఆర్కియాలజీ అధికారి సుభాష్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ అధికారులు పాల్గొన్నారు. అలాగే మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్, అల్లే బిక్షపతి, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ కుమార్‌తో పాటు గ్రామపంచాయతీ సభ్యులు, మాజీ ఉప సర్పంచ్‌లు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.హెరిటేజ్ వాక్ ద్వారా మహేశ్వరం ప్రాంతంలోని చారిత్రక కట్టడాలు, పురాతన బావుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## మహేశ్వరం నూతన ఎంపీడీవోను కలిసిన సర్పంచ్ నవీన్



విజేత, మహేశ్వరం : మహేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్ శారద బాధ్యతలు స్వీకరించినందున మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,పాలక వర్గ సభ్యులు కాకి పరమేష్, ఆకుల వీరిబాబు, మహమ్మద్ అజాం, నాయకులు జటావత్ హనుమంత్, ఆవులకాడి శ్రీశైలం, వత్తుల సన్నీ కుమార్, బొమ్మనమైన బాబు పంచాయతి కార్యదర్శి సుజాత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శారద,ని మండల పంచాయతి అధికారి ఎన్, రవీందర్ రెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు

## ప్రజా సమస్యలు పరిష్కరించండి

**- మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**





విజేత మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట్, మీర్‌పేట్, ప్రాంతాలలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ను కలిసి వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలపై అధిక భారం పడుతున్న ప్రాపర్టీ టాక్స్‌లను తగ్గించాలని కోరారు. అలాగే బడంగ్‌పేట్ ప్రాంతంలో 33 కేవీ హై టెన్షన్ లైన్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పేద ప్రజల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని, బలాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పబ్లిక్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అల్మాస్ గూడ ప్రాంతంలో కన్వర్షన్ గ్రీన్ జోన్ రెసిడెన్షియల్ జోన్‌కు సంబంధించిన హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా స్లమ్ ప్రాంతాలలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి 20 లీటర్ల ఉచిత మంచినీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలకు సంబంధించిన ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు, హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కాలనీల అసోసియేషన్ సభ్యులు, బడంగ్‌పేట్–మీర్‌పేట్ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ప్రభుత్వ పాఠశాలకి తాళ్ల శ్రీశైలం గౌడ్ ఆర్థిక సహాయం




విజేత, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల శ్రీశైలం గౌడ్ రూ.50 వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా తాళ్ల శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించిందని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు వచ్చి 50వేల రూపాయలు అందించిన తాళ్ల శ్రీశైలం గౌడ్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విజేత నల్గొండ
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

# ఈనెల 23న యాదాద్రి కి విచ్చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- జిల్లా అధికారులంతా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి
- బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా ల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలి
- ధాన్యం కొనుగోలు రవాణా వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి







విజేత, యాదాద్రి భువనగిరి : ఈ నెల 23 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రంలో టెంపుల్ సిటీ వద్ద వేద పాఠశాల శంకుస్థాపనకు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్క రరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, అదనపు ఎస్పిలక్ష్మీనారాయణ, జిల్లా స్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీ ణాభివృద్ధి శాఖ, ఇ ఇ అర్ అండ్ బి ఎస్సీ ఇరిగే షన్, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఈ ఈ పంచాయతీ రాజ్, వైద్య శాఖ, ట్రాన్స్ కో , హార్టికల్చర్ డిపిఆర్ఓ,సివిల్ సప్లై , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పనులు పూర్తి చేయాల న్నారు.వేదిక వద్ద అన్ని ఏర్పాట్లుచేయాలని టెంపుల్ ఈ ఈ కోరారు. టెంపుల్ సిటీ వద్ద హెలిప్యాడ్ అన్ని ఏర్పాట్లుచేయాలని ఆర్ అండ్ బి అధికారులను, భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబ స్తును, భారీ కేడింగ్ పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమా పక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి ,అధికా రులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని, మున్సిపాలిటీ, జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పని చేయాలన్నారు. వేద పాఠశాల వద్ద శంకుస్థాపన కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.అనంతరం బక్రీద్ ఏర్పాట్లపై, ధాన్యం కొనుగోలు, ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ సెన్సెస్, పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికా రులతో సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28న పవిత్ర బక్రీద్ పండగ ఉన్నందున ఈద్గా ల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధితఅధికా రులను ఆదేశించారు.. బక్రీద్ పండగ దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమ న్వయతో విధులు నిర్వహించాలని అన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశుద్ధ్యం , మంచినీరు కరెంటు, వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేప ట్టాలన్నారు. బక్రీద్ పండగ రోజున మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుం దని అన్నారు.ధాన్యం కొనుగోలు రవాణాలో మరింత వేగం పెంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటా ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. సరిపడా హమాలీలను పెట్టుకుని కొనుగోలైన ధాన్యం త్వరగా లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు.ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బిఎల్ఓ ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేయాలని మండల తాసిల్దార్లను ఆదేశిం చారు. ఖచ్చితమైన ధ్రువీకరణ సరైన డేటా నమోదులో పారదర్శకతతో పనిచేయాలన్నారు. జన గణన -2027 మొదటి విడతలో భాగంగా ఇంటింటి సర్వే సక్రమంగా పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు .ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు.అందరి వివరా లు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివి జనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,డిఆ ర్డిఏ నాగిరెడ్డి, పోలీస్ అధికారులు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# దేవరకొండలో ప్రశాంతంగా ముగిసిన మెడికల్ షాపుల బంద్



విజేత, దేవరకొండ : నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో మెడికల్ షాపుల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. ది ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జాతీయ సంస్థ పిలుపులో భాగంగా ది తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్. స్థానిక దేవరకొండ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఈ బంద్‌ను నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా షాపులను మూసివేసి నిరసన తెలిపారు.అయితే, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రజలు కూడా తమ నిరసనకు సహకరించాలని అసోసియేషన్ ప్రతిని ధులు కోరారు. అత్యవసరం పరిస్థితులలో మెడిసిన్ మందులు అమ్మేందుకు గార్లపాటి జగతయ్య మెడికల్ హాల్ అందుబాటులో ఉంచినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అద్యక్షులు గార్లపాటి జగతమ్య, అద్యక్షలు. గుంటోజు చంద్రశేఖర్ కార్యదర్శి -బాల గణేష్, కోషదికారి: పొట్ట బత్తుల శేఖర్,తదితరుల కార్య సద్యులు,తదితర కెమిస్ట్ సోదరులు రియాజ్, శ్రవణ్, నాగరాజు, మారం మల్లయ్య , కృష్ణ అపోలో, మెడిప్లస్ ప్రశాంత్, బాబా, తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించాలని వివోఏ ల సమ్మె



విజేత, వలిగొండ : తమ సమస్యలు పరిష్క రించాలంటూ ఐకెపి వివోఏ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు వలిగొండ మండల కేంద్రంలోని ఐకేపీ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ల (వి ఓ ఏ) ఆందోళనలు చేస్తున్నారు. వీఓఏలు వారి డిమాండ్లను నెరవేర్చాలంటూ నిరసనలు కొనసాగిస్తు న్నారు. ప్రభుత్వం పట్టించుకునే వరకు నిర వధిక సమ్మెతో పాటు వినూత్నమైన కార్య క్రమాలను చేపట్టి.. నిరసనలు చేస్తామని తెలిపారు.

డిమాండ్ లు : వీఓఏలను సెర్ప్ ఉద్యోగు లుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలి.కనీస వేతనం రూ.20000లు ఇవ్వాలి.ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి.ప్రతి మహిళ సంఘ సభ్యురా లికి సాధారణ బీమా కల్పించాలి.వీఓఏ లకు సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలి. గ్రేడింగ్కు సంబంధం లేకుండా ప్రతి నెల వీఓఏలకు వ్యక్తిగత అకౌంట్లోకి వేతనాలు జమ చేయాలి.అర్హులైన వీఓఏలను సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలి.ఈ సమ్మెలో విఓఏల మండల అధ్యక్షురాలు చేగురి బాలమణి, కార్యదర్శి మద్దెల ఇందిర, బత్తిని వనజ, జంగం సైదమ్మ, అనపర్తి బిక్షపతి, బంధారపు ధనుంజయ, కల్యూరి నరసింహ పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శంకర్ నాయక్



విజేత – తుర్కపల్లి : తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డిగా ధనావత్ శంకర్ నాయక్‌ను నియమించారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జరిగిన కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శంకర్ నాయక్‌కు నియామక పత్రా న్ని అందజే శారు, ఈ సందర్భంగా ధనావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు శ్రమిస్తానని పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచి మరోసారి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# 'ధాన్యం సేకరణలో అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి'

విజేత, నల్లగొండ : పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాల విషయాన్ని ఆధారాలతో సహా నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం కలెక్టర్ బి.చంద్రశేఖర్‌కు అందజేసి చర్యలు తీసు కోవాల్సిందిగా కోరారు. కనగల్ మండలం జి.ఎడవెల్లి గ్రామంలోని ధాన్య సేకరణ కేంద్రంలో రెండు రకాల ట్రక్ షీట్లతో రైతులను మోసం చేస్తున్నా రని, రైతులకు ఇచ్చే ట్రక్ షీట్‌లో ఒక రకమైన తూకం, మిల్లర్ దగ్గర నుండి మరో రకమైన తూకంతో ట్రక్ షీట్లు ఇస్తున్నారని, అందుకు సంబం ధించిన ఆధారాలు కలెక్టర్ కు అందజేసి వారిపై వెంటనే చర్యలు తీసుకో వాలని కోరారు. తిప్పర్తి మండలంలోని మర్రిగూడెం, తిప్పర్తి, ఇండ్లూరు, మామిడాల తదితర ధాన్య సేకరణ కేంద్రాలకు బయటి రాష్ట్రం నుండి ధాన్యం వస్తుందని స్థానికంగా ఉన్న నాయకులు ధాన్యం సేకరణ నిర్వాహ కులతో కుమ్మక్కై ఆ ధాన్యాన్ని కొంటున్నట్లు తెలిపారు. దీనిపై తమ పార్టీ నాయకులు ఆధారాలతో బయటపెట్టినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని కలెక్టర్ కు తెలియజేశారు. అదేవిధంగా నల్లగొండ మండలం అన్నపర్తి ధాన్య సేకరణ కేంద్రాల్లో ఇంతవరకు 25 శాతం కొనుగోళ్లు కూడా జరుప లేదని, కలెక్టర్ వెంటనే వీటిపై స్పందించి తగు చర్యలు తీసుకుని ధాన్య సేకరణను వేగవంతం చేయాలని కోరారు. కలెక్టర్ వీటన్నిటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, అన్నెపర్తి సర్పంచ్ మేక అరవింద్ రెడ్డి, మాజీ సర్పంచులు ఎలుక శ్రీనివాస్ రెడ్డి, కోట్ల జైపాల్ రెడ్డి, పెటిక కరుణ్ జయరాజ్, ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



# నల్లగొండ ఆర్టీసీ డిపో కమిటీ ఎన్నిక




విజేత, నల్లగొండ : తెలంగాణ మజ్దూర్ యూని యన్ అశ్వద్ధామరెడ్డి నాయకత్వంలో బుధవారం నల్లగొండలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నల్లగొండ డిపో కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. జోనల్ నాయకుడు మీలా ప్రభాకర్ రావు, నల్లగొండ ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోపబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తయ్యబుద్దిన్ మాట్లాడుతూ.. ఆర్టీసీలో ఎప్పటి నుండో ఎదు రుచూస్తున్న విలీన ప్రక్రియ జూన్ 2న ప్రకటిం చాలని కోరడం జరిగిందన్నారు. జోనల్ నాయకుడు మీలా ప్రభాకర్ రావు మాట్లాడు తూ.. సమ్మెలో భాగంగా 32 డిమాండ్లలో మిగిలిన 29 డిమాండ్లను వెంటనే చర్చించి పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించాలని తెలియజేశారు. నల్లగొండ డిపో నూతన కమిటీ అధ్యక్షుడిగా బి.రామలింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సీహెచ్ శంకరయ్య, డిపో కార్యదర్శిగా ఈ.సత్తిరెడ్డి, అదనపు కార్య దర్శిగా శివకుమార్, కోశాధికారిగా ఎస్.వెం కన్న, డిపో కార్యవర్గ సభ్యులుగా ఎల్లయ్య, ఈ కే మోహన్, శారద, జయప్రద, పద్మ, రాణి ఎన్నికయ్యారు

విజేత ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్

# సగం మందికే సగం రేటు గ్యాస్

- 895 రోజులైనా అమలుకాని హామీలు
- కాంగ్రెస్ పార్టీ రూ. 500 అని చెప్పిన గ్యాస్ డబ్బులు వెంటనే వేయాలి
- జోన్నలను ఎకరానికి 25 క్వింటాళ్లు కొనుగోలు చేయాలి
- సరిపడా గన్ని సంచులు అందజేయాలి
- 3 బడ్జెట్ సమావేశాలైన దత్తత జిల్లాకు 3 పైసలు కూడా కేటాయించక పోవడం సిగ్గు చేటు
- ప్రజా పాలన కాదు - పనికిమాలిన పాలన
- బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్





విజేత, ఆదిలాబాద్ : అమలుకానీ హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ విమర్శిం చారు. ప్రభుత్వం వచ్చాక రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పిన ప్రభుత్వం సగం మందికే సగం రేటు గ్యాస్ అందిస్తుందని మండి పడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రూ. 1050 చెల్లించి గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తున్న అనేకమంది లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తా మని చెప్పిన రూ. 500 ఖాతాల్లో రావడం లేదని, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే సగం మందికే డబ్బులు జమ చేస్తుందని మండిప డ్డారు. ఇప్పటికే 3 విడతల రైతుబంధు ఎగ్గొట్టిన నెలకు ఒక ఎకరానికి వేస్తూ టైం పాస్ చేస్తుందని మజర్ పేర్కొన్నారు. ప్రజా పాలన అంటే సగం మందికి సగం రేటు, ప్రజా పాలన అంటే మహిళకు ఫ్రీ టికెట్, మగవారికి డబుల్ టికెట్, ప్రజా పాలన అంటే కట్టిన ఇండ్లు కూల్చడం, ప్రజా పాలన అంటే 3 సంవత్సరాలు అయిన ఎమ్మెల్యేలకు సీడీపీ నిధులు కేటాయిం చకపోవడం, ప్రజా పాలన అంటే ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, ప్రజా పాలన అంటే పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయం ఇదేనా కాంగ్రెస్ ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా 100 రోజుల్లో అమలు అని చెప్పిన మాట అవాస్తవ మని నమ్మి 895 రోజులైనా హామీలు అమలు కాలేదని ప్రజలకు గ్యాస్ డబ్బులు, రైతులకు రైతుబంధు డబ్బులు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి దత్తత జిల్లాగా పేరు ఉన్న ఆదిలాబాద్ కు పేరు తప్ప పని ఏమి జరగలేదని అన్నారు. అసెంబ్లీలో 3 బడ్జెట్ సమా వేశాలు పూర్తయిన దత్తత ఆదిలాబాద్ జిల్లాకు మూడు పైసలు కూడా కేటాయించని ముఖ్య మంత్రితో ఆదిలాబాద్ జిల్లాకు న్యాయమా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలుచేసి ఉంటే ప్రజా పాలన అయ్యేదని ఇప్పుడు ఈ పాలన పనికిమాలిన పాలన అని అన్నారు. జూన్ 2వ తేదీన ఆదిలాబాద్ పర్యట నకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దత్తత జిల్లా ఆదిలాబాద్ కు ప్రత్యేక నిధులు మరియు ఇంజినీర్ కళాశాల, అయిర్పోర్టు, సీసీఐ పున ప్రారంభానికి అనుమతులతోనే రావాలని డిమాండ్ చేశారు. కొడంగల్ డిక్లరేషన్ పేరిట రూ. 10,000 కోట్లు కొడంగల్ కు కేటాయిం చిన రేవంత్ రెడ్డి, వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాకు రూ. 5,000 కోట్లు మంజూరు పత్రంతోనే ఆదిలాబాద్ జిల్లాకు రావాలని డిమాండ్ చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎకరానికి 25 క్వింటాళ్లు జొన్నలు కొనాలని డిమాండ్ చేసింది, కానీ నేడు అధికారంలో ఉండి ఎకరానికి 10 క్వింటాల్లే కొనడం సిగ్గు చేటు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడుతూ అధికారం కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. గన్ని సంచులు లేక రైతులు మార్కెట్ యార్డుల్లో, కొనుగోలు కేంద్రాల్లో వర్షంలో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కనీసం కొనే పంటలకు గన్ని సంచులు అందించలేకపోతుందని అన్నారు.

## ఆన్లైన్ ఔషధ విక్రయాలను రద్దు చేయాలీ



విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి : ఆన్లైన్లో ఔషధ విక్రయాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియే షన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో మెడికల్ షాపు బందు పాటిం-చారు.ఈ సందర్భంగా ఆర్డి ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఆర్డి ఓ కి వినతిపత్రం అందించారు. అసోసియేన్ ప్రధాన కార్యదర్శులు సాధం రవీందర్, నేరెళ్ల ప్రమోద్,కోశాధికారి బద్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ స్లీప్ లేకుండా ఆన్లైన్లో మందులు విపరీస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం దీని మీద స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## భానుడి భగభగ...
## 44 డిగ్రీలకు చేరుతున్న ఉష్ణోగ్రతలు...



విజేత మామడ : రోహిణి ఎండలకు రోకళ్ళు పగులు తాయనీ అని నానుడి మధ్యాహ్నం అయితే మాడు పగులుతుంది అన్న ట్లువుంది గా ఉంది.చివరి వారంలో వచ్చే రోహిణి కార్తె ముందుగానే వచ్చిందేమో అన్నట్లుగా వుంది ప్రస్తుత పరిస్థితి,రో జురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో గత వారం రోజులుగా 42 డిగ్రీల నుండి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతుండటంతో, మధ్యాహ్న సమయంలో ఇల్లు దాటి బయటకు రావడం కూడా కష్టంగా మారింది.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యూత్ లీడర్ షిప్ సదస్సు







విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి : " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక " కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ సాంకేతిక శిక్షణ కేంద్రం (ఐటిఐ) లో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. "యూత్ లీడర్ షిప్ సమ్మిట్" అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేం దుకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడు తోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మవి శ్వాసంతో ముందుకు సాగాలని, దేశ రాజ కీయాల్లో యువత పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. యువజన, క్రీడల శాఖ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమ్మిట్ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నర సింహారెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయ లక్ష్మి, ఐటీఐ కన్వీనర్ కోటిరెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం వేయాలి : ఎస్పీ అఖిల్ మహాజన్



విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. స్టేషన్‌లో ఉన్న వాహనాల స్థితిగతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీ కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూ ర్వకంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.విపిఓ విధానాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి గ్రామంలో సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, గుడుంబా, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమ రవాణా, పశువుల అక్రమ తరలింపును పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురుస్వామి, బజార్హత్నూర్ ఎస్ఐ జి రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియ... నిజమైన ఓటరు తమ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





విజేత మామడ : స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో చేప ట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ వివరా లను సమగ్రంగా వివరించారు. జూన్ 25 వ తేదీ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని అన్నారు. బూత్ లెవెల్ అధికా రులు (బిఎల్ఓ లు) ఓటర్ల వివరాలకు సంబంధించి ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారం లు ఇస్తారని అన్నారు. ఓటర్లు నింపిన వివరాలతో కూడిన ఎన్యూమరేషన్ ఫారం లు జూలై 24 తేదీ వరకు తిరిగి తీసు కుంటారు అని వివరించారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారంలు ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో కూడా సమ ర్పించవచ్చునన్నారు. వివరాల పరిశీలన తర్వాత, ఎస్ఐఆర్ కి సంబంధించి, జూలై 31 వ తేదీన డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ జాబితాను ప్రచురిస్తామని చెప్పారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ లో ఓటరు పేరు లేకపోతే తగిన ఆధారాలతో సంబంధిత ఫామ్ లను నింపి, ధ్రువీకరణ (డిక్లరేషన్) తో ఈఆర్ఓ లను సంప్రదించవచ్చునని చెప్పారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తెలుపవచ్చునని స్పష్టం చేశారు. వివరాల పరిశీలన తర్వాత, అక్టోబర్ ఒకటవ తేదీన తుది ఎలక్టోరల్ రోల్ జాబితా ప్రదర్శిస్తామని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణకు సంబంధించి ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ తరుపున బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఏ) లను నియమించాలని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా, పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతి నిధులకు నియోజకవర్గ, మండల, గ్రామీణ స్థాయిలలో సమావేశాలు నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించా లని తెలిపారు. అనంతరం తహసిల్దార్ లు, అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికా రులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బం దీగా పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. ఏఈఆర్ఓ లు ఎస్ఐఆర్ ప్రక్రియను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవే క్షించాలని తెలిపారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఖానాపూర్ ఈఆర్ఓ గంగాధర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

విజేత
మహబూబ్ నగర్
మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల,
నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట

## అర్హులైన పేదలందరికీ ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలి..!

### - పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్



విజేత మామడ : బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా, ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. నరేగా పథకం జూన్ 30 వరకు మాత్రమే కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరంగా చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపర చాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. నీటి సంరక్షణ కు సంబంధించి చేపట్టిన పనుల వివరాలను సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని వివరించారు. ఈ చర్యలకు గాను గత సంవత్సరం రాష్ట్రానికి ఎన్నో అవార్డులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ పనులు పకడ్బందీగా కొనసాగాలని తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ ఎప్పటికప్పుడు ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతు-న్నాయని, ఉష్ణోగ్రతలు అధికమయ్యే సమయానికి ముందే పనులు ముగించాలని తెలిపారు. ఉపాధి హామీ పనుల ప్రాంతాలలో ఖచ్చితంగా త్రాగునీరు, టెంట్ ఉండాలని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఉపాధి హామీ పథకంలో భాగంగా కల్పించాలని అన్నారు. ఈ వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యపై వెంటనే స్పందించాలి

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్





జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ కోస్గి పోలీస్ స్టేషన్ తనిఖీ అనంతరం నారాయణపేటకు వెళ్తుండగా మద్దూరు మండలం దొరేపల్లి గ్రామ సమీపంలో రైతులు తమ వరిధాన్యాన్ని తరలించేందుకు లారీలు రావడం లేదని ఎస్పీ కి వివ-రించారు రైతుల సమస్యను తెలుసుకున్న వెంటనే జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

## ధాన్యం కొనుగోలులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు..

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



విజేత: జయశంకర్ భూపాలపల్లి : ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి చిట్యాల హెడ్క్వాటర్ శ్రీ మహావీర రైస్ మిల్లు,శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయ్యిన వెంటనే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని, ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ట్రక్ షీట్‌లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమని, మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని, కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు.గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని మిల్లర్లు హామలిని పెంచి దిగుమతి వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్,జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

### - కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి



విజేత తాండూరు : బషీరాబాద్ మండలం గొట్టిగ కాలాన్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి అంత్యక్రియలకు 3000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొత్తూరు మాణిక్ రావు, కొత్తూరు నర్సింలు, బోయిని శ్రీనివాస్, బోయిని రాజు, ద్యావరిఈరప్ప గ్రామ పెద్దలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మండల రైతులకు అందుబాటులో జీలుగు, జనుము విత్తనాలు

### వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి



విజేత : చిగురుమామిడి : రైతులు ఎదురుచూస్తున్న జీలుగు, జనము విత్తనాలు మండలంలోని వివిధ గ్రామాలకు చేరుకుంటున్నాయి. 50 శాతం సబ్సిడీపై జీలుగు,జనుము విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి తెలిపారు.పచ్చి రొట్ట ఎరువుతో అధిక దిగుబడులు సాధించవచ్చని, పచ్చి రొట్ట సాగుతో భూసారం మరింత పెరుగుతుందని ఏవో పూర్ణచందర్ రెడ్డి తెలిపారు.జీలుగ విత్తనాలు 30కిలోల బస్తాకు 2452.50,జనుము విత్తనాలు 40కిలోల బస్తాకు ₹3110పై రైతులకు అందజేస్తున్నట్లు చెప్పారు.ఈ జీలుగు,జనుము విత్తనాలు చిగురుమామిడి మామిడి సొసైటీ, నవాబుపేట,సుందరగిరి, చిగురుమామిడి డిసిఎంఎస్ లలో,ఇందుర్తిలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అవసరం ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కోట గుళ్ళ శిల్ప సంపద అద్భుతం

### - ఆధ్యాత్మిక యోగ గురువు స్వామి అంబర





విజేత, గణపురం : గణపురం మండల కేంద్రంలోని కాకతీయులు నిర్మించిన కోటగుళ్లు దేవాలయ శిల్ప సంపద ఎంతో అద్భుతమని ఆధ్యాత్మిక యోగ గురువు స్వామి అంబర అన్నారు. బుధవారం స్వామి అంబర యోగ బృందం కోటగుళ్లను స ంద ర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు గణపతి నందీశ్వరునికి, గణపేశ్వరునికి, ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారు గంట పాటు యోగ నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట యోగ బృందం శిరీష రవితేజ, పవన్, కృష్ణ మహేందర్ జీవన్, వినిల్ ,రాణి తదితరులు ఉన్నారు.

# తుది దశకు చేరిన ధాన్యం సేకరణ ప్రక్రియ

- మరో వారం రోజుల్లో పూర్తి కానున్న కొనుగోళ్లు
- వేసవి తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక సౌకర్యాలు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లాలో యాసంగి–2026 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మరో వారం రోజుల్లోపు ధాన్యం సేకరణను పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని ఆమె వెల్లడించారు.ప్రభుత్వం తరపున ధాన్యం సేకరణ కోసం ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఆధ్వర్యంలో ఈసారి జిల్లాలో మొత్తం 739 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 6.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని, సుమారు రూ.1,500 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించగా, రైతుల ఖాతాల్లో రూ.1,320 కోట్ల బిల్లులు జమ అయినట్లు వివరించారు. ధాన్యం సేకరణ పూర్తయిన ప్రాంతాల్లో ఇప్పటికే 430 కొనుగోలు కేంద్రాలను మూసివేసినట్లు తెలిపారు. ఇంకా మిగిలిన కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 40 వేల నుంచి 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, మరో వారం రోజుల్లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనుగోళ్లు పూర్తి అవుతాయని పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో వరి కోతలు ఆలస్యంగా జరుగుతున్న కారణంగా ఇప్పుడిప్పుడే దిగుబడులు వస్తుండటంతో, అలాంటి ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కాగా, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లుల అన్‌లోడింగ్ పాయింట్ల వద్ద రైతులు, హమాలీల కోసం ఫస్ట్ ఎయిడ్ కిట్లు, తాగునీటి సదుపాయం, ఓఆర్ఎస్ సాచెట్లు, మజ్జిగ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కొన్ని రైస్‌మిల్లుల వద్ద మధ్యాహ్న సమయంలో ఉచిత భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ చివరి దశలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలిస్తూ, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండటంతో పాటు, ధాన్యం రవాణా కోసం తగినన్ని లారీలను సమకూర్చినట్లు, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు.





# విజేత నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

## ప్రజా పాలన జిల్లా స్థాయి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తన చాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలు, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించేందుకు వీలుగా సమగ్ర వివరాలతో నివేదికలను అందించాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా ప్రదర్శించేలా నివేదికలు ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, శాఖల వారీగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, సీ.పీ.ఓ రతన్, డీ.పీ.ఆర్.ఓ ఎన్.పద్మశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం

### - ఆన్లైన్లో మందుల అమ్మకాలను ఆపాలంటూ డిమాండ్




విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా వ్యాప్తంగా మందుల దుకాణాల బంద్ విజయవంతం అయినట్లు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. మధుసూదన్ తెలిపారు.మందులను ఆన్ లైన్ అమ్మకాలను నిలిపివేయాలని కోరుతూ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఒక్కరోజు దేశవ్యాప్త మందుల దుకాణాల బంద్ కు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లావ్యాప్తంగా విజయవంతమైంది. జిల్లా కేంద్రంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎన్. మధుసూదన్ మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకూడదని కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్లో మందుల అమ్మకాలని ప్రవేశపెట్టిందన్నారు. కరోనా ముగిసినప్పటికీ ఇప్పటికీ ఆన్లైన్లో మందుల అమ్మకాలు కొనసాగుతున్నవని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా 20 నుంచి 50 శాతం వరకు రాయతీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతు నాసిరకం మందులను సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా దిగివచ్చి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఆధ్వర్యంలో నడిచె దుకాణాలలో మందుల అమ్మకాలను ప్రోత్సహించాలని కోరారు. ఈమధ్య ఎఐ టెక్నాలజీతో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తయారుచేసి మందులను తెప్పించుకోవడం చాలా ప్రమాదకరమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.సుధాకర్, కోశాధికారి ఎం.సాయిలు, ఉపాధ్యక్షులు సురేందర్, రవీందర్రావు, పట్టణ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి సంతోష్, కోశాధికారి మల్లేష్ పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా మెడికల్ షాప్‌ల బంద్

- ఆన్లైన్ లో మందుల విక్రయం (ఈ-ఫార్మసీ) విధానాన్ని నిరసిస్తూ నిరవధిక బంద్ పాటించి నిరసన




విజేత, ఏర్గట్ల : ఫార్మసిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏర్గట్ల మండల వ్యాప్తంగా మెడికల్ షాప్ యజమానులు మంగళవారం స్వచ్ఛందంగా దుకాణాలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు మెడికల్ షాపులు మూతపడటంతో ప్రజలు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఫార్మసీ రంగానికి సంబంధించిన వివిధ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, ఆన్‌లైన్ మరియు అనధికార మందుల విక్రయాలను అరికట్టాలని, అర్హత కలిగిన ఫార్మసిస్టులకే ఔషధ విక్రయ అనుమతులు ఇవ్వాలని వారు కోరారు. మెడికల్ షాప్ నిర్వాహకులు మాట్లాడుతూ, చిన్న వ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.బంద్‌కు మండలంలోని మెడికల్ షాప్ యజమానులు, ఫార్మసిస్టులు మద్దతు తెలిపారు. అనంతరం తమ డిమాండ్లకు సంబంధించిన వినతిపత్రాన్ని పై అధికారులకు పంపించారు.

# కోటగిరిలో మెడికల్ షాపుల బంద్ విజయవంతం

విజేత, కోటగిరి : ఆన్లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైందని కోటగిరి, పోతంగల్ మండలాల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్ల సాయిలు, ప్రధాన కార్యదర్శి సీతాలే విజయ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, దీని ద్వారా చిన్న మెడికల్ షాపుల పై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పల సాయిలు, నాగభూషణం గౌడ్, కప్ప సాయిలు, సాయగౌడ్. మాశెట్టి విఠల్ ,




నరేందర్ గోపాల్, శ్రీకాంత్ లింగరాం తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలు కుటుంబానికి ఎస్ఎస్సి విద్యార్థులు చేయూత..




విజేత, బాన్సువాడ : బీర్కూర్ మండలంలో తమతో బీర్కూర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న స్నేహితురాలకు చేయూతగా నిలిచారు.2012–13 ఎస్ఎస్సీ బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందజేశారు.తమ క్లాస్మేట్ కూతురు సహస్ర ఆరోగ్యం బాగా లేకపోవడంతో అన్నపూర్ణ తోటి స్నేహితులు రూ.18వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..తమ పూర్వ ఎస్ఎస్సీ బ్యాచ్కు చెందిన విద్యార్థి ఆపదలో ఉన్నదని పూర్వ విద్యార్థులు అందరం కలిసి ఆర్థిక సాయం చేశామని,భవిష్యత్తులో సైతం ఆ కుటుంబానికి భరోసాగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సీ బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# గిరిజన పల్లెల ప్రగతికే 'ఆది కర్మయోగి అభియాన్'!

- జగన్నాధపురంలో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యత
- సర్పంచ్ కుంజా వినోద్




విజేత, ములకలపల్లి : దశాబ్దాల తరబడి ఏజెన్సీ ప్రాంతాల్లో వెనుకబాటుకు గురవుతున్న గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం 'ఆది కర్మయోగి అభియాన్' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని జగన్నాధపురం గ్రామ సర్పంచ్ కుంజా వినోద్ గారు అన్నారు. ఈ పథకం కింద ఎంపికైన జగన్నాధపురం గ్రామ పంచాయతీ కేంద్రంలో, స్థానిక గిరిజన సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఒక భారీ ర్యాలీ, అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మౌలిక వసతుల కల్పనే ధ్యేయంఈ సమావేశంలో సర్పంచ్ కుంజా వినోద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన గిరిజన గ్రామాల్లో జగన్నాధపురం ఒకటి కావడం మన ప్రాంతానికి దక్కిన గొప్ప అవకాశమన్నారు. ఈ అభియాన్ ద్వారా గ్రామానికి కావలసిన అన్ని రకాల మౌలిక సదుపాయాలను త్వరలోనే కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో ప్రధానంగా పౌష్టికాహార లోపాన్ని నివారించడం, పరిశుభ్రతను పాటించడం, నాణ్యమైన చదువును పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు.గిరిజనుల చైతన్యానికి క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలిగ్రామీణ ప్రాంతాల్లోని గిరిజనులను విద్యా, ఆరోగ్య విషయాల్లో చైతన్యవంతులుగా మార్చేందుకు అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది కలిసికట్టుగా సహకరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముందు జగన్నాధపురం గిరిజన సొసైటీ పరిధిలో గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ప్రధాన సమావేశంలో ఐటీడీఏ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉదయ్ ఎమ్మార్వో బండి భాగ్యలక్ష్మి , ఎంపీడీవో రామారావు , పీహెచ్సీ వైద్యులు శంకర్ అంగన్‌వాడీ సూపర్వైజర్ నాగమణి , పంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం పాల్గొన్నారు.అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు సోయం బోడప్ప , రామాచారి షేక్ జానీ మరీదు నాగు , మీడియం నారాయణ , కూరం రామకృష్ణ , రాజేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు మరియు పంచాయతీ సిబ్బంది ఈ ప్రగతి సమీక్షా సమావేశంలో భాగస్వాములయ్యారు.

## లోతుగడ్డ లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం





విజేత మెంటాడ: మండలంలోని లోతు గడ్డలో ఎంపీడీవో పప్పు సుదర్శన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలలు సాకారం చేసేదిశగా స్వచ్ఛ్ ఆంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఎన్నో సీజనల్ వ్యాధుల నుంచి బయట పడవచ్చని ముఖ్యంగా వాతావరణ కాలుష్యాన్ని నివారించి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ భీమారావు, టిడిపి నాయకులు కృష్ణమూర్తి, అంబాసిడర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆండ్ర జలాశయం నుండి త్రాగునీటి సరఫరా కొరకు 50 క్యూసెక్కుల నీరు విడుదల



విజేత మెంటాడ : విజయనగరం మున్సిపాలిటీ త్రాగునీటి సరఫరా కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆండ్ర జలాశయం నుండి చంపావతి నదిలో కి నెలిమర్ల (3), రామతీర్థలు (3) మరియు కుదిపి (3) వద్ద ఉన్న పంపు హౌసెస్ వద్ద నీటి మట్టం పెరుగుట కొరకు 50 క్యూసెక్కుల నీటిని తేదీ 21.05.2026 గురువారం ఉదయం 10 గంటలకు నుండి 15 రోజులు అనగా తేదీ 06.06.2026 శనివారం వరకు విడుదల చేయడం జరుగుతుందనీ. చంపావతి నది తీర మండలాలు, గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆండ్ర జలాశయం అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ప్రభుత్వ భూములపై కన్నేసిన మట్టిమాఫియా..

- నిత్యం వందలాది వాహనాల్లో మట్టి తరలింపు
- నిబంధనలకు విరుద్ధంగా చెరువుల్లో లోతు తవ్వకాలు
- భారీ వాహనాల్లో మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్న వైనం
- చోద్యం చూస్తోన్న సంబంధిత అధికారులు
- రవాణా అధికారుల పైనా ఆరోపణలు



విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి మండలంలో అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారం రోజురోజుకు మరింత విస్తరిస్తూ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. అనుమతులు లేకుండా, లేదా అరకొర అనుమతులతోనే చెరువులు, ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రింబవళ్లు జేసీబీలు, టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం సాగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

### అర్ధరాత్రి అక్రమ తవ్వకాలతో బెంబేలెత్తుతున్న గ్రామాలు

మండలంలోని పలు గ్రామాల చెరువులు, వాగులు, ప్రభుత్వ ఖాళీ భూములు అక్రమ మట్టి మాఫియాకు కేంద్రాలుగా మారిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అర్ధరాత్రి సమయాల్లో భారీ యంత్రాలతో తవ్వకాలు జరుపుతూ ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో యంత్రాల శబ్దాలు, వాహనాల రాకపోకలతో ప్రజలు నిద్రపోలేని పరిస్థితి నెలకొంది.చెరువుల్లో నిబంధనలకు విరుద్ధంగా లోతైన గుంతలు తవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో జరిగిన విషాద ఘటనలు ఇంకా ప్రజల మదిలో ఉండగానే మళ్లీ అదే తరహాలో తవ్వకాలు కొనసాగుతుండటం ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది.

### సరైన పత్రాలు లేకుండానే వందలాది వాహనాల సంచారం

ప్రతిరోజూ వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లు అధిక లోడుతో రోడ్లపై తిరుగుతున్నప్పటికీ రవాణా శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. అనేక వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడం, డ్రైవర్లకు లైసెన్సులు లేకపోవడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటి అంశాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయని ఆరోపిస్తున్నారు.గ్రామీణ రహదారులు భారీ వాహనాల రాకపోకలతో దెబ్బతింటుండగా, పాదచారులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లు, టిప్పర్లు ప్రమాదాలకు కారణమవుతున్నప్పటికీ సంబంధిత శాఖలు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

### అధికారుల మౌనంపై ప్రజల్లో బహిరంగ చర్చలు

ఇంత పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్, రవాణా, పోలీసు శాఖల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్న స్థానికుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు మట్టి మాఫియా ప్రభావంతోనే అధికారులు మౌనం పాటిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రజల నుంచి పలుమార్లు ఫిర్యాదులు వెళ్లినా కేవలం పేరుకే తనిఖీలు నిర్వహించి మళ్లీ పరిస్థితిని వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.

### పర్యావరణానికి తీవ్ర ముప్పు

అక్రమ మట్టి తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. చెరువుల లోతు పెరగడం వల్ల భూగర్భ జలాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, వర్షాకాలంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అదేవిధంగా వ్యవసాయ భూముల సారవంతత తగ్గిపోవడంతో రైతులు భవిష్యత్తులో నష్టపోయే ప్రమాదం ఉందని అంటున్నారు.

### ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి

జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అక్రమ మట్టి తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యంపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.అక్రమ మట్టి తవ్వకాలను పూర్తిగా అరికట్టకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు, పర్యావరణ నష్టాలు తప్పవని ప్రజలు హెచ్చరిస్తున్నారు. "ప్రజల ప్రాణాలు ముఖ్యమా... లేక మట్టి మాఫియా లాభాలా?" అనే ప్రశ్న ఇప్పుడు సత్తుపల్లి మండలంలో గట్టిగా వినిపిస్తోంది.

# పెద్దిపాలెం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో బీజేపీ నేతలు

- ఉపాధి కార్మికులకు మజ్జిగ పంపిణీ చేసిన జిల్లా విబిజి రాంజీ కన్వీనర్ కుండల సాయి కుమార్ యాదవ్..



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో వి.బి.జి రాంజీ ఉపాధి హామీపనులను బిజెపి నాయకులు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా వి.బి.జి రాంజీ పథకం కన్వీనర్ కుండల సాయికుమార్ యాదవ్,జిల్లా బీజేపీ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సూచనలు మేరకు పరిశీలించారు.ఈ సందర్భం గా లబ్ధిదారులకు అందుతున్న రోజువారీ వేతనం పని దినాలు, పనిముట్ల సరఫరా గురించి ఆరా తీశారు. పథకం అమలు,లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మరిన్ని సంక్షేమ పథకాలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కార్మికులకు సూచించారు.వి బి జి రాంజీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 125రోజుల పనిదినాలు, కనీస వేతనం రోజుకు 308 రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అనంతర ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి కార్మికులకు మజ్జిగ పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మారే బుజ్జి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కందా వీరస్వామి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉషారాణి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొరగడ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ అభినయ్ దర్శన్‌పై దాడి కేసు.. వివరాలు వెల్లడించిన ఎస్పీ




విజేత, అల్లూరి సీతారామరాజు జిల్లా : పాస్టర్ అభినయ్ దర్శన్‌పై హత్యాయత్నం అవాస్తవమని, దీనికి సంబంధించి 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల చింతపల్లి పరిసర ప్రాంతాల్లో తన కారుపై గుర్తుతెలియని దుండగులు దాడి చేశారని, తృటిలో తాను ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నానని అభినయ్ దర్శన్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఇదంతా నాటకమని పోలీసులు విచారణలో గుర్తించారు. ఈ కేసు వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మీడియాకు వివరించారు. కల్పిత దాడి ఘటనలో 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఇందులో ఏ1గా పాస్టర్ అభినయ్ దర్శన్ ఉన్నట్లు వెల్లడించారు. ఏ2గా బిల్లా కిరణ్, ఏ3గా కె. బెన్హర్, ఏ4గా భానుప్రసాద్ పేర్కొన్నారు. దాడికి సహకరించిన వసంత్ కుమార్, ప్రేమ్ కుమార్, సత్యరాజు, ఇంద్రకుమార్‌లపై కూడా కేసులు నమోదు చేశామని అన్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారనే అభియోగంపై కూడా కేసులు పెట్టామని అన్నారు. అభినయ్ దర్శన్‌పై గతంలోనూ కేసులు ఉన్నాయని ఎస్పీ వెల్లడించారు. వరకట్నం, యువతిని వేధించిన కేసులు ఉన్నట్లు చెప్పారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.